నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 2-2-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి:31 సంచిక:139 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

ఆగామి కాల మందున
నీగోళపు ప్రజల కోర్కె లీడేర్చుటకై
మాగాణి భూమి దినమును
యాగమువలె జరుపవలయు నానందముతోన్

(ఫిబ్రవరి 2 ప్రపంచ మాగాణి భూముల దినోత్సవం)

-రాధశ్రీ
సెల్:9494481210

చురక

కొట్లాడుడు తిట్లాడుడు
కాదు బతుకు మార్చేది
మౌలిక అభివృద్ధి దృష్టే
మన బాధలు తీర్చేది
సరిదిద్దుకు తప్పొప్పులు
సాగుటే ఇకా కర్తవ్యం
అది మరిస్తే పార్టీలకు
అదృశ్యమే భవితవ్యం

-వేల్పుల నారాయణ
9440433475



రూ. 50,65,345 కోట్లతో కేంద్ర బడ్జెట్.. కేటాయింపులు...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ మొత్తంగా రూ. 50,65,345 కోట్ల కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రెవెన్యూ వసూళ్లను రూ. 34,20,409 కోట్లుగా అంచనా వేశారు. మూలధన వసూళ్లలో రూ. 16,44,936 కోట్లుగా ఉండబోతున్నట్లు తెలిపారు. 2025-26 బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణ రంగానికి నిధులు కేటాయించారు. ఆ తర్వాత గ్రామీణాభివృద్ధికి నిధులు కేటాయించారు. శాస్త్ర, సాంకేతిక రంగానికి రూ. 55 వేల కోట్లు కేటాయించినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు.

బడ్జెట్ 2025 సమగ్ర స్వరూపం

రెవెన్యూ వసూళ్లు రూ. 34,20,409 కోట్లు

పన్ను వసూళ్లు రూ. 28,37,409 కోట్లు

పన్నేతర వసూళ్లు రూ. 5,83,000 కోట్లు

మూలధనం వసూళ్లు రూ. 16,44,936 కోట్లు

రుణాల రికవరీ రూ. 29 వేల కోట్లు

ఇతర వసూళ్లు రూ. 47 వేల కోట్లు

అప్పులు, ఇతర వసూళ్లు రూ. 15,68,936 కోట్లు

మొత్తం ఆదాయం రూ. 50,65,345 కోట్లు

మొత్తం వ్యయం రూ. 50,65,345 కోట్లు

రెవెన్యూ ఖాతా రూ. 39,44,255 కోట్లు

వడ్డీ చెల్లింపులు రూ. 12,76,338 కోట్లు

మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు రూ. 4,27,192 కోట్లు

మూలధన ఖాతా రూ. 11,21,090 కోట్లు

వాస్తవ మూలధన వ్యయం రూ. 15,48,282 కోట్లు

రెవెన్యూ లోటు రూ. 5,23,846 కోట్లు

నికర రెవెన్యూ లోటు రూ. 96,654 కోట్లు

ద్రవ్య లోటు రూ. 15,68,936 కోట్లు

ప్రాథమిక లోటు రూ. 2,92,598 కోట్లు

బడ్జెట్ కేటాయింపులు ఇలా..

రక్షణ రంగం ? రూ. 4,91,732 కోట్లు

గ్రామీణాభివృద్ధి ? రూ. 2,66,817 కోట్లు

హోం శాఖ ? రూ. 2,33,211 కోట్లు

వ్యవసాయ, అనుబంధ రంగాలు ? రూ. 1,71,437 కోట్లు

విద్యారంగం ? రూ. 1,28,650 కోట్లు

ఆరోగ్య రంగం ? రూ. 98,311 కోట్లు

పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు

ఐటీ, టెలికాం ? రూ. 95,298 కోట్లు

ఇంధన రంగం ? రూ. 81,174 కోట్లు

వాణిజ్యం, పారిశ్రామిక రంగాలు ? రూ. 65,553 కోట్లు

సామాజిక, సంక్షేమ రంగం ? రూ. 60,052 కోట్లు

శాస్త్ర, సాంకేతిక రంగం ? రూ. 55,679 కోట్లు

వచ్చే వారం ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లు.. కీలక ప్రకటన చేసిన నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1కేంద్ర బడ్జెట్‌పై వేతన జీవులు బోలెడన్నీ ఆశలు పెట్టుకున్నారు. కొత్త ఆదాయపు పన్ను విధానాలు తీసుకురావాలని చాలా మంది ట్యాక్స్ పేయర్లు కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన చేశారు. వచ్చే వారం పార్లమెంట్‌లో ఇన్‌కమ్ ట్యాక్స్(ప్రత్యేక వ్యక్తిగత ఆదాయపు పన్ను) బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ బిల్లుకు సంబంధించిన మూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని పేర్కొన్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్‌లో అనవసరపు సెక్షన్లను తొలగిస్తామని తెలిపారు.

మరోవైపు పట్టణాల్లో ఆదాయ వృద్ధి, పేదరిక నిర్మూలనపై దృష్టి పెట్టినట్లుగా నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ క్రమంలోనే పట్టణ పేదల కోసం రూ.30 వేల పరిమితితో యూపీఐ లింక్డ్ క్రెడిట్ కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే, బీమారంగంలో వంద శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతిస్తున్నామని పేర్కొన్నారు. కస్టమ్స్ చట్టంలో మార్పులు, 7 రకాల సుంకాలను తొలగిస్తామని చెప్పారు.

బడ్జెట్ లో తెలంగాణకు మరోసారి అన్యాయం- రేవంత్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్, ఫిబ్రవరి 1ంద్ర బడ్జెట్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మేం ఏం అడిగాం? మీరు ఇచ్చింది ఏమిటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.. మరోసారి కేంద్రం తెలంగాణకు అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు..కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఆర్థిక శాఖ అధికారులు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమావేశమయ్యారు..ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారని సమాచారం. రాష్ట్రంలో అనుసరించాల్సిన ఆర్థికపరమైన విధానాలు, పథకాల ప్రాధాన్యతపై వారు చర్చించారు.

మేం అడిగింది ఒక్కటైనా ఇచ్చారా - మంత్రి దుద్దిళ్ల ..

దేశ జీడీపీలో ఎక్కువ భాగం తెలంగాణదే అయినప్పటికీ, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన నిధుల వాటా తప్పనిసరిగా రావాలని ఆయన అన్నారు. పక్క రాష్ట్రానికి, ఇతర రాష్ట్రాలకు నిధులు ఎందుకు ఇచ్చారనే ఆలోచన తెలంగాణ ప్రజల్లో కలగకుండా ఉండాలంటే, ఇక్కడి బీజేపీ నాయకులు నిధులు తీసుకురావాలని ఆయన అన్నారు.

ఇంత అన్యాయమా -మంత్రి కొండా సురేఖ

2025-26 కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ మంత్రి కొండా సురేఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆమె ఆవేదన చెందారు. కేంద్ర బడ్జెట్ తీవ్ర నిరాశకు గురిచేసిందని అన్నారు. దేశంలోని చిన్న రాష్ట్రమైన తెలంగాణకు నిర్మలా సీతారామన్ తగినన్ని నిధులు కేటాయించకపోవడం బాధాకరమని, ఈ విషయంలో మాట్లాడటానికి తనకు మాటలు కూడా రావడం లేదని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల అభ్యర్థనలను కేంద్రం పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను కేంద్రం విస్మరించిందని విమర్శించారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతోందని, రాజకీయంగా రాష్ట్రాన్ని దెబ్బతీయాలని చూస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన మీడియాతో మాట్లాడుతూ, నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయించింది శూన్యమన్నారు. తెలుగు కోడలు అయి ఉండి కూడా నిర్మలా సీతారామన్ తెలంగాణపై అభిమానం చూపించలేకపోయారని విమర్శించారు. త్వరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రంలో రాజకీయ లబ్ధి కోసం భారీగా కేటాయింపులు చేశారని ఆరోపించారు. తెలంగాణ ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఇతర బీజేపీ నేతలు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు కేంద్రమంత్రులను, ప్రధానమంత్రిని కలిసి తెలంగాణకు రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆయన అన్నారు. తెలంగాణకు అవసరమైన అంశాల్లో కేంద్రం సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుంది.. కేంద్ర బడ్జెట్‌పై రాహుల్‌గాంధీ విమర్శ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1ఇవాళ పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్-2025 పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పందించారు. ఈ బడ్జెట్ 'బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా ఉంది అని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొని ఉందని, ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు.

ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. బడ్జెట్‌లోని సానుకూల అంశాలు, లోపాల ప్రస్తావన ఎత్తకుండా రాహుల్‌గాంధీ నేరుగా 'బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ లా బడ్జెట్ ఉంది' అని వ్యాఖ్యానించారు. అయితే మరోవైపు ప్రధాని నరేంద్రమోదీ మాత్రం బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ బడ్జెట్‌ను దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల బడ్జెట్‌గా అభివర్ణించారు. ఈ మేరకు ప్రధాని మోదీ ఒక వీడియో ప్రసంగాన్ని విడుదల చేశారు.

గడిచిన పదేళ్లలో ఇదే అత్యంత బలహీన బడ్జెట్ : గౌరవ్ గొగోయ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1పార్లమెంటులో ఇవాళ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ పై కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ స్పందించారు. బడ్జెట్‌లో ఏ మాత్రం పస లేదని విమర్శించారు. గడిచిన పదేళ్లలో ఇదే అత్యంత బలహీనమైన బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. ఈ బడ్జెట్‌లో సామాన్యులకు మేలు చేసే అంశం ఏమున్నదని ప్రశ్నించారు.

అదేవిధంగా మహా కుంభమేళాలో తొక్కిసలాటపై తాము పార్లమెంట్‌లో చర్చను కోరుకుంటున్నామని గౌరవ్ గొగోయ్ చెప్పారు. మహాకుంభమేళా తొక్కిసలాటపై చర్చకు డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు అందరం వాకౌట్ చేశామని, అయినప్పటికీ చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందా లేదా..? అనే విషయంలో తమకు ఎలాంటి సమాచారం లేదని ఆయన అన్నారు. సభలో చర్చ ద్వారానే ఏ విషయంలోనైనా నిజానిజాలు బయటికి వస్తాయని గొగోయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

నేడు ఢిల్లీకి సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ఫిబ్రవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు, ఎల్లుండి రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. రేపు ఉదయం ఆయన ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, 3 వ తేదీతో ప్రచారం ముగుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ తరపున ప్రచారంలో పాలొనేందుకు సిఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లనున్నారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఎన్నికల్లో 699 మంది అభ్యర్థులు బరిలో నిలుసున్నారు. ఢిల్లీలో కూడా కాంగ్రెస్ కర్ణాటక, తెలంగాణ తరహాలోనే గ్యారంటీలతో కూడిన హామీలు ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే గెలుపే లక్ష్యంగా తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలపై అక్కడి ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి వివరించనున్నారు. మరోవైపు ఎపి నుంచి సిఎం చంద్రబాబు నాయుడు కూడా ఎన్డీయే ప్రభుత్వం తరపున ఢిల్లీలో ప్రచారానికి సిద్ధమయినట్టుగా తెలిసింది. ఈ క్రమంలోనే ఢిల్లీలో తెలుగు రాజకీయ నేతలు ప్రచారం కీలకంగా మారనుంది.

దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లుగా బడ్జెట్

-దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదు
-మాజీ ఆర్థిక మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్ ఫిబ్రవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);2025 -26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదని మాజీ ఆర్థిక మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా..? అని పునర్ సమీక్షించుకోవాలని ఎక్స్ వేదికగా కోరారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదని సూచించారు. దేశమంటే మట్టి కాదోయో దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్, దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరమని వ్యాఖ్యానించారు. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం అని పేర్కొన్నారు. 2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారని, 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా..? అని అడిగారు. యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారు..? అని ప్రశ్నించారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా..?.. తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా..?..ఇది కేంద్ర బడ్జెట్‌లా లేదు, కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌లాగా ఉందని విమర్శించారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు..? అని నిలదీశారు. తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరూపించిందని వ్యాఖ్యానించారు. తెలంగాణకు ప్రయోజనాల కోసం, తెలంగాణ ప్రజల కోసం ఎప్పటికైనా పోరాడేది బిఆర్ఎస్ పార్టీయేనని మరోసారి రుజువైందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడటంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు వైఫల్యం చెందుతున్నాయన్న విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చనున్న వికసిత్ భారత్ బడ్జెట్ 2025-26: ప్రధాని

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కేంద్ర బడ్జెటు 2025-26పై తన అభిప్రాయాలను ఈ రోజు వీడియో సందేశం ద్వారా తెలియజేశారు. భారతదేశం అభివృద్ధి ప్రయాణంలో ఈ రోజు ఒక ముఖ్య ఘట్టాన్ని ఆవిష్కరించిందని శ్రీ మోదీ ప్రధానంగా చెప్పారు. ఈ బడ్జెటు 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలకు అద్దంపట్టడంతోపాటు దేశంలో ప్రతి ఒక్కరి కలలను నెరవేరుస్తుందని వ్యాఖ్యానించారు. యువత కోసం అనేక రంగాల్లో తలుపులను తెరిచారు, సామాన్య పౌరుడే వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన భారత్) ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోతాడని ఆయన స్పష్టంచేశారు. ఈ బడ్జెటు బలాన్ని అనేక రెట్లు పెంచనుందని, ఈ బడ్జెటు పొదుపును, పెట్టుబడిని, వినియోగాన్ని, వృద్ధిని ఇంతలంతలు చేస్తుందని ప్రధాని అన్నారు. 'ప్రజల బడ్జెటు'ను ఇచ్చినందుకు కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్‌కు, ఆమె బృందానికి అభినందనలు తెలిపారు.

సాధారణంగా, బడ్జెటు దృష్టంతా ప్రభుత్వ ఖజానాను ఎలా నింపాలా అనే విషయంపైనే ఉంటుందని ప్రధాని అన్నారు.

ఏమైనా, ఈ బడ్జెటు పౌరుల జేబులను ఎలా నింపాలా, వారి పొదుపు మొత్తాలను ఎలా పెంచాలా, వారిని దేశాభివృద్ధిలో భాగస్వాములను ఎలా చేయాలా అనే అంశాలపై దృష్టి సారించిందన్నారు. ఈ లక్ష్యాల సాధనకు ఈ బడ్జెటు పునాది వేసింది అని ఆయన ఉద్ఘాటించారు.

"ఈ బడ్జెటులో సంస్కరణల దిశగా ముఖ్యమైన అడుగులు వేశారు" అని శ్రీ మోదీ అన్నారు. పరమాణుశక్తి రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించాలన్న చరిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్న సంగతిని ప్రధానంగా ప్రస్తావించారు. శాంతియుత ప్రయోజనాలకు పరమాణు శక్తిని వినియోగించుకోవడమన్నది రాబోయే కాలంలో దేశాభివృద్ధి సాధనలో ముఖ్య పాత్రను పోషించనుందని ఆయన తెలిపారు. ఉపాధిని కల్పించే అన్ని రంగాలకు బడ్జెటులో ప్రాధాన్యాన్ని ఇచ్చారని ఆయన ఉద్ఘాటించారు. రెండు ప్రధాన సంస్కరణలు భవిష్యత్తులో గొప్ప మార్పులను తీసుకురానున్నాయని శ్రీ మోదీ చెప్పారు. నౌకానిర్మాణ పరిశ్రమకు మౌలిక సదుపాయాల రంగ హోదాను కల్పించడం వల్ల దేశంలో పెద్ద పెద్ద నౌకల నిర్మాణానికి ఊతం అంది, ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌కు (స్వయంసమృద్ధ భారత్ ఉద్యమం) జోరును అందిస్తుందన్నారు. అలాగే 50 పర్యాటక నగరాల్లోని హోటళ్లను మౌలిక సదుపాయాల రంగం కేటగిరీలో చేర్చడం ఈ రంగానికి దన్నుగా నిలుస్తుంది. దీంతో మన దేశంలో ఉద్యోగాలను సృష్టించే రంగాల్లో అతి పెద్ద రంగంగా ఉన్న ఆతిథ్య రంగానికి కూడా కొత్త శక్తి వస్తుందన్నారు. 'వికాస్ భీ, విరాసత్ భీ' (అభివృద్ధి, వారసత్వం) మంత్రంతో దేశం ముందంజ వేస్తోందని ప్రధాని వివరించారు. జ్ఞాన్ భారతం మిషన్‌ను ప్రారంభించి చేతిరాతలో ఉన్న ఒక కోటి పుస్తకాలను పదిలపరచాలని ఈ బడ్జెటులో కీలక చొరవ తీసుకున్నారని ఆయన చెప్పారు. దీనికి తోడు, దేశంలోని జ్ఞాన పరంపర ద్వారా ప్రేరణను పొందుతూ ఒక జాతీయ డిజిటల్ భండారాన్ని ఏర్పాటు చేయనున్నారని ప్రధాని గుర్తుచేశారు.

రైతులను ఉద్దేశించి బడ్జెటులో పొందుపరిచిన చర్యలు వ్యవసాయ రంగంలో, పూర్తి గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఒక కొత్త విప్లవానికి పునాదిని వేస్తాయని శ్రీ మోదీ అన్నారు. ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజనలో భాగంగా 100 జిల్లాల్లో నీటి పారుదల సదుపాయాలతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధి చోటు చేసుకోనుందన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితిని రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచడం వల్ల రైతులకు మరింత సహాయం అందనుందని ఆయన స్పష్టంచేశారు.

బడ్జెటు రూ. 12 లక్షల వరకు ఆదాయానికి పన్నును మినహాయించిందని ప్రధాని ప్రధానంగా చెబుతూ, అన్ని ఆదాయ వర్గాల వారికీ పన్ను మినహాయింపులను అందించారని, దీంతో మధ్య తరగతి వారితోపాటు కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి చాలా ప్రయోజనం కలుగుతుందన్నారు.

"తయారీ మొదలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను, సూక్ష్మ, లఘు, మధ్యతరహా వాణిజ్య సంస్థ (ఎంఎస్ఎంఈ)లను, చిన్న వ్యాపార సంస్థలను బలపరచడానికి బడ్జెటు సమగ్రంగా దృష్టి సారించింద"ని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు. స్వచ్ఛ సాంకేతికత, తోలు, పాదరక్షలు, ఆటవస్తువుల తయారీ పరిశ్రమ వంటి రంగాలు జాతీయ తయారీ మిషన్‌లో భాగంగా ప్రత్యేక అండదండలను అందుకొన్నాయని తెలిపారు. దేశంలో తయారు చేసే ఉత్పాదనలు ప్రపంచ మార్కెట్లో ఆదరణ పొందేటట్లు చూడాలన్నదే లక్ష్యమని ఆయన స్పష్టంచేశారు.

రాష్ట్రాలలో హుషారైన, పోటీతత్వంతో కూడిన పెట్టుబడి వాతావరణాన్ని ఏర్పరచడానికి బడ్జెటు ప్రత్యేక ప్రాధాన్యాన్నిచ్చిందని శ్రీ మోదీ అంటూ, ఎంఎస్ఎంఈలకు, అంకుర సంస్థల (స్టార్ట్-అప్స్)కు పరపతి హామీని రెట్టింపు చేసిన సంగతిని తెలిపారు. షెడ్యూల్డు కులాలు (ఎస్‌సీ), షెడ్యూల్డు తెగలు (ఎస్‌టీ), మహిళల్లో నవ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం రూ. 2 కోట్ల వరకు రుణాలను పూచీకత్తు లేకుండానే ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టనుండడం గురించి కూడా ఆయన ప్రస్తావించారు. గిగ్ వర్కర్ల కోసం బడ్జెటులో ఓ ప్రధాన ప్రకటన ఉందని, వారి పేర్లను తొలిసారిగా ఈ-శ్రమ్ (వ-ూష్ట్రతీజీఎ) పోర్టల్‌లో నమోదు చేసి ఆరోగ్య సంరక్షణ, ఇతర సామాజిక భద్రతా పథకాలను అందుబాటులోకి తేనున్నారని ప్రధాని చెప్పారు. కార్మికుల శ్రమను గౌరవించే అంశానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ చర్య చాటిచెబుతోందని ప్రధాని అన్నారు. జన్ విశ్వాస్ 2.0 వంటి నియంత్రణ సంబంధ సంస్కరణలు, ఆర్థిక సంస్కరణలు కనీస స్థాయి ప్రభుత్వం, విశ్వాసంపై ఆధారపడ్డ పరిపాలన..

ఈ అంశాల్లో నిబద్ధతను పటిష్టపరుస్తాయని ఆయన తెలిపారు.

ప్రసంగాన్ని ముగిస్తూ, ఈ బడ్జెటు దేశంలో ప్రస్తుత అవసరాలను తీర్చడం ఒక్కటే కాకుండా భవిష్యత్తు కోసం దేశాన్ని సన్నద్ధపరచడంలో కూడా సాయపడుతుందని ప్రధాని చెప్పారు. డీప్ టెక్ ఫండ్, జియో స్పేషియల్ మిషన్, న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ వంటి వాటితో సహా అంకుర సంస్థల(స్టార్ట్-అప్స్) కోసం పొందుపరిచిన కార్యక్రమాలను గురించి ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. ఈ చరిత్రాత్మక బడ్జెటు ద్వారా లాభపడనున్న దేశ పౌరులందరికీ ఆయన అభినందనలు తెలిపారు.

వృద్ధ భారతానికి శాపంగా కీళ్ళ నొప్పులు, వాపుల రుగ్మత

(02 ఫిబ్రవరి "కీళ్ళ నొప్పుల అవగాహన దినం" సందర్భంగా)

కీళ్ళ వాపులు, నొప్పుల ప్రమాదకర సమస్య వృద్ధాప్యానికి శాపంగా మారుతున్నది. ఇలాంటి దీర్ఘకాలిక ఆటో-ఇమ్యూన్ (శరీర వ్యాధినిరోధక వ్యవస్థ తన శరీర కణజాలంపై దాడి చేయడం) అనారోగ్య రుగ్మతను "రుమటాయిడ్ ఆర్థరైటిస్" లేదా "కీళ్ళవాతం, కీళ్ళ నొప్పులు, కీళ్ళ వాపులు"గా పేర్కొనడం జరుగుతుంది. ఈ కీళ్ళకు(జాయింట్స్) సంబంధించిన రుగ్మతకు ఖచ్చితమైన చికిత్స ఏదీ లేనప్పటికి సమయానుకూలంగా సరైన జాగ్రత్తలు తీసుకొన్నపుడు గణనీయ ఉపశమనం కలుగుతుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనారోగ్యం ఫలితంగా కీళ్ళ వాపులతో తీవ్రమైన కీళ్ళనొప్పులు కలిగి, వైకల్యంతో పాటు ఎముకల ఎరోజన్ లేదా కోత జరుగుతూ, శరీరానికి పాకుతూ అనేక రకాల అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్ ముదురుతూ గుండె, మూత్రపిండాలు, కండరాలు, ఊపిరితిత్తులు, ఎముకల సమస్యలకు దారి తీస్తుంది. ఖచ్చితమైన చికిత్స అందుబాటులో లేకపోవడం వల్ల సరైన జీవనశైలి, వైద్య సలహాలతో రుమటాయిడ్ ఆర్థరైటిస్ వ్యాధి నుంచి ఉపశమనం పొందవచ్చు. జన్యు, పర్యావరణ, హార్మోనల్, స్థూలకాయం, జీవనశైలి, ఆహారపు అలవాట్లు ప్రభావాలు లాంటి పలు కారణాలతో రుమటాయిడ్ ఆర్థరైటిస్ రోగం వస్తుంది. ఊ వ్యాధి ముదిరితే చివరకు శస్త్ర చికిత్స కూడా చేయడం గమనిస్తున్నాం.

కీళ్ళనొప్పులు, వాపులకు అవగాహనే సరైన ఔషధం:

1858లో ఆల్‌ఫ్రెడ్ బి. గర్రొడ్ గుర్తించిన రుమటాయిడ్ ఆర్థరైటిస్ రోగానికి కొంత కాలం ఎలాంటి ఉపశమన వైద్యం అందుబాటులోకి రానప్పటికీ, 1949లో పెయిన్ కిల్లర్స్ రాకతో కొంత ఉపశమనం కలుగుట, 1988లో 'మెథోట్రెగ్జేట్' చికిత్స కూడా ప్రారంభమైంది. తాత్కాలిక ఉపశమనం కలిగినప్పటికీ కొంత కాలానికి తిరిగి ఇదే సమస్య తీవ్రం కావడం కూడా గమనిస్తున్నాం. 2011లో రుమటాయిడ్ ఆర్థరైటిస్ రోగులు ఏకమై "రుమటాయిడ్ పేషంట్ ఫౌండేషన్" అనే వేదికను ఏర్పాటు చేసి ఈ వ్యాధి పట్ల అవసరమైన శాస్త్రీయ అవగాహన కలిగించడం ప్రారంభమైంది. ఇదే క్రమంలో 2013 నుంచి 02 ఫిబ్రవరి రోజున ప్రపంచవ్యాప్తంగా "రుమటాయిడ్ ఆర్థరైటిస్ అవగాహన దినం (కోళ్ళవాపులు, నొప్పుల అవగాహన దినం)" పాటిస్తూ, ఆ వ్యాధిగ్రస్థులకు అవగాహన కలిగించాలని నిర్ణయించడం హర్షదాయకం. ఏ వయస్సు వారికైనా వచ్చే అవకాశం ఉన్న రుమటాయిడ్ ఆర్థరైటిస్ వ్యాధి 20 - 50 ఏండ్ల వారికి తరుచుగా కనిపిస్తుంది. పురుషుల కన్న మహిళలకు 2.5 శాతం అధికంగా రుమటాయిడ్ ఆర్థరైటిస్ వస్తుందని గమనించారు. భారతదేశంలో దాదాపు ఒక శాతం (వెయ్యి మందిలో పది మందికి) జనాభాను రుమటాయిడ్ ఆర్థరైటిస్ బాధిస్తున్నది.

రుమటాయిడ్ ఆర్థరైటిస్ రోగులు తీసుకోవలసిన జాగ్రత్తలు:

రుమటాయిడ్ ఆర్థరైటిస్ రోగుల తీసుకోవలసిన జాగ్రత్తల్లో తగు వ్యాయామాలు(నడక/ధ్యానం/యోగా/పెంపుడు జంతువులతో గడపడం/నచ్చిన సంగీతం వినడం), సమయానుకూలంగా మధ్య మధ్య విశ్రాంతి తీసుకోవడం, కూరగాయలు/పండ్లు/నట్స్/తృణధాన్యాలు/ఆలివ్ ఆయిల్ లాంటి ఆహారం తీసుకోవడం, పరిమిత ఆల్కహాల్ సేవనం(దాదాపు 60 ఎంఎల్), పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండడం, ఒత్తిడిని తగ్గించే ప్రాణాయామాలు, నొప్పి కలుగుతున్న భాగాల్లో వేడి తాపడం పెట్టడం, వాపులు ఉన్న ప్రదేశాల్లో ఐస్ లాంటి చల్లటి గుడ్డలతో ఉపశమనం పొందడం, వైద్యుల సూచనలు తీసుకోవడం, శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవడం, వంట చేస్తున్నపుడు నిలబడకుండా స్టూల్‌పై కూర్చొని పని చేయడం, గంటల తరబడి కూర్చొని పని చేయకుండా మధ్య మధ్య లేచి నడవడం, ఎప్పుడూ ఇంట్లో కూర్చోకుండా కొంత సమయం బయట గడపడం, సురక్షితంగా ప్రయాణాలు కూడా చేయడం, కుటుంబ సభ్యులతో సరదాగా గడపడం, నిద్రకు తగు సమయం ఇవ్వడం, స్వయం నియంత్రణతో ఉండడం లాంటి జాగ్రత్తలతో గణనీయంగా ఉపశమనం పొందవచ్చు.

సాధారణంగా వృద్ధుల్లో అధికంగా కనిపించే రుమటాయిడ్ ఆర్థరైటిస్ వ్యాధి పట్ల రోగులు, రోగి సంబంధీకులు, కుటుంబ సభ్యులు, వైద్య సిబ్బంది, కేర్ టేకర్స్, పౌర సమాజం పూర్తి అవగాహనను కలిగి రాకుండా జాగ్రత్త పడడంతో పాటు పెరగకుండా చూసుకోవడం జరగాలి. ఎలాంటి చికిత్స లేకపోవటంతో జాగ్రత్తలే మన ముందున్నా మార్గాలని గుర్తించి అడుగులు ముందుకు వేద్దాం, కీళ్ళ నొప్పులు, వాపులకు చరమగీతం పాడుదాం.

-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

భావి ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించేది యువతీయువకుల మానసిక ఆరోగ్యమే: ఆర్థిక సర్వే 2024-25

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1జీవితంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవడానికీ, సత్ఫలితాలు వచ్చే విధంగా పనిచేయడానికీ మానసిక ఆరోగ్యం తోడ్పడుతుంది. మానసిక స్వస్థతలో మన అందరి మనో-భావోద్వేగ, సామాజిక, జ్ఞానాత్మక, భౌతిక సామర్థ్యాలు ఇమిడి ఉంటాయి. దీనినే మేధస్సు ఏకీకృత స్వస్థతగా కూడా అవగాహన చేసుకోవచ్చని కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఈ రోజు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే 2024-25లో వివరించారు.

జీవన శైలి, పని ప్రదేశం, మానసిక స్వస్థత

జీవనశైలి ఎంపికలు, పనిప్రదేశంలో నెలకొనే వాతావరణం, కుటుంబంలోని పరిస్థితులు.. ఇవి ఉత్పాదకతకు ముఖ్యమైన అంశాలు అని ఆర్థిక సర్వే స్పష్టంచేసింది. భారత్ ఆర్థిక రంగంలో పెట్టుకొన్న లక్ష్యాలను సాధించడానికి బాల్యంలో, యవ్వన దశలో అవలంబించే మేలైన జీవనశైలి ఎంపికలపై తక్షణం శ్రద్ధ తీసుకోవాలని సూచించింది.

ఇంటర్‌నెట్‌ను, ముఖ్యంగా సామాజిక మాధ్యమాలను అత్యధికంగా ఉపయోగిస్తున్న కారణంగా బాలలు, యవ్వన దశలో ఉన్న వారిలో మానసిక ఆరోగ్య సమస్యలు ఎక్కువవుతున్నాయని ఆర్థిక సర్వే పేర్కొంది. జోనాథన్ హైయిట్ రాసిన 'ద ఎంక్షస్ జెనరేషన్: హౌ ద గ్రేట్ రీవైరింగ్ ఆఫ్ చిల్డ్రన్ ఈజ్ కాజింగ్ ఎన్ ఎపిడెమిక్ ఆఫ్ మెంటల్ ఇల్‌నెస్' అనే పుస్తకాన్ని గురించి సర్వే ఉదాహరిస్తూ, పెరిగి పెద్దయ్యే అనుభవానికి 'ఫోన్ ఆధారిత బాల్యం' అనే ప్రస్తావనతో ఆ పుస్తకం ఒక కొత్త భాష్యాన్ని చెప్పినట్లు తెలిపింది.

పనిచేసే చోటులో మంచి వాతావరణం మెరుగైన మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుందని ఆర్థిక సర్వే స్పష్టంచేసింది. జీవనశైలి ఎంపికలు, కుటుంబ స్థితిగతులు కూడా మానసిక స్వస్థత పరంగా ముఖ్య పాత్రను పోషిస్తాయని కూడా సర్వే తెల్పిచెప్పింది.

అల్ట్రా-ప్రాసెస్డ్ ఫుడ్స్ ను గానీ, లేదా జంక్ ఫుడ్‌ను గానీ అప్పుడప్పుడు మాత్రమే తీసుకొంటూ ఉన్న వ్యక్తుల మానసిక ఆరోగ్యం వాటిని క్రమంతప్పక తీసుకొంటూ ఉన్న వ్యక్తులతో పోలిస్తే మెరుగ్గా ఉంటోందని ఆర్థిక సర్వే తెలిపింది. వ్యాయామం అప్పుడప్పుడూ మాత్రమే చేసే వారూ, తీరిక సమయంలో ఎక్కువ సేపు సామాజిక మాధ్యమాలలో గడిపే వారూ, లేదా తమ కుటుంబంతో సన్నిహితంగా మెలగకుండా ఉంటున్న వారూ, దీర్ఘకాలం పాటు కేవలం ఒకే చోటులో కూర్చొని పనిచేస్తున్న వారూ.. వీరి మానసిక ఆరోగ్యం కూడా అంత బాగుండడం లేదు.

మానసిక స్వస్థత తక్కువ స్థాయిలకు పడిపోవడం చింతించాల్సిన విషయమనీ, ఈ ప్రవృత్తులు ప్రసరిస్తున్న ఆర్థిక ప్రభావాలు సైతం అంతే కలవరపాటుకు లోను చేస్తున్నాయనీ సర్వే ప్రధానంగా చెప్పింది.

పనిచేసే చోటుల్లో ప్రతికూల వాతావరణం, చాలావరకూ కూర్చొని ఉండే భంగిమలోనే పనిచేయాల్సివస్తుండడం సైతం మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయనీ, చివరకు ఆర్థిక వృద్ధి వేగంలో అడ్డంకులు ఏదురవుతున్నాయనీ వివరించింది.

పాఠశాలల్లో, కుటుంబం స్థాయిలో ఆరోగ్యకరమైన స్థితిగతులను ప్రోత్సహించడం కోసం అనువైన వాతావరణాన్ని ఏర్పరచాల్సిన అవసరం ఉందనీ, దీనిలో బాలలనూ, యవ్వన దశలో ఉన్న వారినీ ఇంటర్‌నెట్‌కు దూరంగా ఉంచడం, స్నేహితులతో అనుబంధాన్ని పెంచుకోవడానికీ, ఇంటి బయట ఆడుకోవడానికీ, కుటుంబంతో సన్నిహితంగా మెలగడానికీ కాలాన్ని కేటాయించనివ్వాలంది. ఇలా చేస్తే వారి మానసిక స్వస్థత మెరుగుపడుతుందని పేర్కొంది.

మనం మన మూలాల్లోకి తిరిగి వెళ్తే మానసిక ఆరోగ్యం పరంగా సర్వోన్నత స్థితిని అందుకోగలుగుతామని ఆర్థిక సర్వే పేర్కొంది. మానవ సంక్షేమం, దేశ స్ఫూర్తిలను నేరుగా ప్రభావితం చేసే అంశాలను బట్టి చూస్తే, సమస్య తీవ్రత విస్తృత స్థాయికి చేరుకొందనీ, మానసిక స్వస్థతను ఆర్థిక అజెండాకు కీలకమైందిగా పరిగణించడం తెలివైన పని అవుతుందనీ ఆర్థిక సర్వే తెలిపింది.

భారతదేశంలో కష్టపడి పనిచేసే పౌరుల సంఖ్య అధికంగా ఉన్న కారణంగా నైపుణ్యాల సాధన, విద్య, శారీరక ఆరోగ్యం, అన్నిటిని మించి యువతీయువకుల మానసిక ఆరోగ్యం వంటి వాటి వల్ల లాభాలందుకోవలసి ఉన్నందువల్ల, యువత మానసిక ఆరోగ్యాన్ని కాపాడడానికి తగిన, ప్రభావశీల నివారక వ్యూహాలనూ, విధానాలనూ రూపొందించాల్సిన సమయం ఆసన్నం అయిందని కూడా సర్వే పత్రం తెలిపింది.

పేటెంట్ నమోదుల్లో అంతర్జాతీయంగా 10 అగ్రగామి దేశాల్లో ఆరో ర్యాంకులో భారత్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1జీడీపీ తొలి ముందస్తు అంచనాల ప్రకారం 2025 ఆర్థిక సంవత్సరంలో పారిశ్రామిక రంగం 6.2 శాతం వృద్ధి సాధిస్తుందని ఆర్థిక సర్వే 2024-25 అంచనా వేసింది. విద్యుత్, నిర్మాణ రంగాలు భారీ వృద్ధితో పారిశ్రామిక రంగానికి చోదకాలుగా నిలుస్తాయని పేర్కొన్నది. కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ శుక్రవారం పార్లమెంటులో భారత ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టారు. పరిశోధన - అభివృద్ధిలో పెట్టుబడులు, ఆవిష్కరణలను పెంపొందిస్తూ.. వృద్ధిని మెరుగుపంచడంతోపాటు చిన్న తయారీదారులను ప్రధాన స్రవంతిలో భాగం చేయడం వివిధ రంగాల్లో వృద్ధికి చోదకంగా నిలుస్తుందని ఆర్థిక సర్వే వెల్లడించింది.

ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్స్, ఫార్మా వంటి వినియోగదారు కేంద్రీకృత రంగాలు వృద్ధికి చోదకాలుగా నిలిచాయని కూడా సర్వే పేర్కొన్నది. భారీ ఆర్థిక వ్యవస్థలుగా భారత్, చైనా ఎదుగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయంగా తయారీ రంగంలో 2.8 శాతం వాటాతో... ప్రపంచవ్యాప్తంగా వస్తున్న పారిశ్రామిక వైవిధ్యం నుంచి భారత్ గణనీయమైన లబ్ధిని పొందవచ్చని ఆర్థిక సర్వే ఆశాభావం వ్యక్తం చేసింది.

చైనా తర్వాత భారత్ రెండో అతిపెద్ద సిమెంటు ఉత్పత్తిదారుగా ఉందని సర్వే పేర్కొన్నది. హైవేలు, రైల్వేలు, గృహ నిర్మాణ పథకాలతో పాటు గ్రామీణాభివృద్ధి, పారిశ్రామిక వృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించడం సిమెంటుకు డిమాండ్‌ను గణనీయంగా పెంచుతుందని సర్వే అంచనా వేసింది.

2025 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ - నవంబర్ లో దేశ ముడి ఉక్కు ఉత్పత్తిలో 3.3 శాతం, తయారైన ఉక్కు ఉత్పత్తిలో 4.6 శాతం వృద్ధి నమోదైందని సర్వే వెల్లడించింది. కొనసాగుతున్న అభివృద్ధి ప్రాజెక్టులు, ప్రజా మౌలిక సదుపాయాలపై పెరుగుతున్న వ్యయం మొదలైనవన్నీ ఉక్కు రంగంలో నిరంతర వృద్ధిని ప్రేరేపిస్తున్నాయి. గృహ నిర్మాణం, పట్టణ - గ్రామీణ మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రభుత్వ కార్యక్రమాలు ఈ రంగంలో డిమాండ్ పెరగడానికి దోహదపడుతున్నాయని కూడా సర్వే తెలిపింది.

మూలధన వస్తువులు (క్యాపిటల్ గూడ్స్)

ఆధునిక తయారీని, పరిశ్రమ 4.0ను ప్రభుత్వం క్రియాశీలకంగా ప్రోత్సహిస్తోంది. తద్వారా, నవోన్మేష ఆధునిక తయారీ- సత్వర పరివర్తన నిలయాలు (సమర్థ)గా ఉద్యోగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి తోడ్పాటు అందిస్తోంది.

ఆటోమొబైల్ పరిశ్రమ

2024 ఆర్థిక సంవత్సరంలో ఆటోమొబైల్ పరిశ్రమ దేశీయ విక్రయాల్లో 12.5 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ రంగంలో వృద్ధికి గల అవకాశాలను గుర్తించిన ప్రభుత్వం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకాన్ని ఏడాది పాటు పొడిగించింది.

ఎలక్ట్రానిక్ పరిశ్రమ

ఎలక్ట్రానిక్ వస్తువుల దేశీయ ఉత్పత్తి 17.5 శాతం సమ్మిళిత వార్షిక వృద్ధి రేటుతో.. 2015 ఆర్థిక సంవత్సరంలో రూ. 1.90 లక్షల కోట్ల నుంచి 2024 ఆర్థిక సంవత్సరంలో 9.52 లక్షల కోట్లకు గణనీయంగా పెరిగిందని ఆర్థిక సర్వే పేర్కొన్నది. మౌలిక సదుపాయాల అభివృద్ధి, సులభతర వాణిజ్యంతో పాటు మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలు.. వివిధ ప్రోత్సాహకాలు దేశీయ తయారీకి ఊతమిచ్చి విదేశీ పెట్టుబడులను ఆకర్షించిందని సర్వే పేర్కొన్నది.

వస్త్ర పరిశ్రమ

ఉపాధి కల్పనలో వస్త్ర పరిశ్రమ ప్రధాన పాత్ర పోషిస్తుందని, భారత తయారీ జీవీఏలో దీని వాటా దాదాపు 11 శాతంగా ఉందని ఆర్థిక సర్వే పేర్కొన్నది. జనపనార ప్రధాన ఉత్పత్తిదారుల్లో ఒకటిగా ఉన్న భారత్.. పత్తి, పట్టు, తయారు చేసిన ఫైబర్ ఉత్పత్తుల్లో ప్రపంచవ్యాప్తంగా రెండో స్థానంలో ఉందని తెలిపింది.

ఫార్మా రంగం

పరిమాణం పరంగా భారత ఫార్మా పరిశ్రమ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని సర్వే తెలిపింది. జనరిక్ ఔషధాలు, క్రియాశీల ఔషధ పదార్థాలు (బల్క్ డ్రగ్స్), ప్రిస్క్రిప్షన్ లేకుండా కొనుగోలు చేయగల (ఓటీసీ) మందులు, టీకాలు, ఏకరూప జీవాధార ఔషధాలు (బయోసిమిలర్స్), జీవాధార ఔషధాల (బయోలాజిక్స్)తో వివిధ రకాల ఉత్పత్తులను ఈ పరిశ్రమ అందిస్తోంది. తద్వారా అంతర్జాతీయ స్థాయిని అందుకుంటోంది. ఫార్మా రంగంలో వార్షిక టర్నోవర్ 2024 ఆర్థిక సంవత్సరంలో రూ. 4.17 లక్షల కోట్లుగా ఉందని, గత ఐదేళ్లుగా 10.1 శాతం సగటు వృద్ధిని నమోదు చేస్తోందని కూడా సర్వే తెలిపింది. అంతేకాకుండా 15 శాతం సమ్మిళిత వార్షిక వృద్ధి రేటుతో వైద్య పరికరాల తయారీ రంగం కూడా దేశంలో వేగంగా పురోగమిస్తోందని సర్వే పేర్కొన్నది.

పరిశోధన - అభివృద్ధి ఆకాంక్షల నడుమ ఆశాజనకంగా ఆవిష్కరణలు

భారత్ లో మేధో సంపత్తి హక్కుల రక్షణకు సంబంధించి బలమైన వ్యవస్థ ఉందని ఆర్థిక సర్వే తెలిపింది. ప్రపంచ మేధో సంపత్తి హక్కుల సంస్థ - 2022 నివేదిక ప్రకారం.. అంతర్జాతీయంగా పేటెంటు నమోదుల్లో అగ్రస్థానంలో ఉన్న 10 దేశాల్లో భారత్ ఆరో ర్యాంకు సాధించింది. జాతీయ మేధోసంపత్తి హక్కుల విధానం-2016 ద్వారా పేటెంట్లు, డిజైన్లు, కాపీ రైట్లు, ట్రేడ్ మార్కులకు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ, నియంత్రణలను ప్రభుత్వం సరళీకరించిందని సర్వే పేర్కొన్నది. పేటెంట్ (నవరణ) నిబంధనలు-2024 పేటెంట్ ప్రక్రియ, నమోదు, నిర్వహణలను మరింత సులభతరం చేసిందని కూడా సర్వే వెల్లడించింది.

ప్రభుత్వం, ప్రైవేటు రంగం, నైపుణ్యాభివృద్ధి వ్యవస్థ, విద్యా వ్యవస్థ, పరిశోధనాభివృద్ధి సంస్థల మధ్య సమన్వయాన్ని సాధించడమే కాకుండా.. తయారీ రంగంలో భారత్‌ను మేటిగా నిలిపే లక్ష్యంతో ఆర్థిక ఆకాంక్షాపరులకు సానుకూల వాతావరణాన్ని సృష్టించినట్టు ఆర్థిక సర్వే ఆశావహ దృక్పథాన్ని వ్యక్తం చేసింది.

ఆపరేషన్ స్మైల్ ద్వారా 161 చిన్నారులకు విముక్తి : అంబర్ కిషోర్ ఝా

వరంగల్, ఫిబ్రవరి 1ఆపరేషన్ స్మైల్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 161 చిన్నరులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గత నెల జనవరి మొదటి తారీఖు నుంచి నెలాఖరు వరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కమిషనరేట్ పోలీసులు బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, కార్మిక శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలు నిర్వహించారు.

ఇందులో బాల కార్మికులు, బడి మానేసిన 161 మంది బాలబాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించామన్నారు. ఇందులో 137 మంది బాలలు, 24మంది బాలికలు ఉన్నారని తెలిపారు. బాలల సంరక్షణ గృహానికి తరలించిన వారిలో తెలంగాణకు చెందిన 92, ఇతర రాష్ట్రాలకు 69మంది చిన్నారులు ఉన్నట్లుగా గుర్తించామన్నారు. ఈ తనిఖీల్లో చిన్నారులచే పనులు చేయించుకుంటున్నా ఏడుగురు షాపు యజమానులపై కేసులు నమోదు చేసినట్లు వివరాలను వెల్లడించారు. అలాగే ఈ తనిఖీల్లో ఉత్తరప్రదేశ్ చెందిన బాలికను దర్భణ్ యాప్ ద్వారా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని, ఎవరైనా చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకునే యాజమానుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు : డీఈ హన్మంతరెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి 1 ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో నగరంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్నది. మార్చి నెలకు ముందే విద్యుత్ డిమాండ్ పెరుగుతున్నది. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌తో వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జూబ్లీహిల్స్, యూసుఫ్‌గూడ, ఎల్లారెడ్డిగూడ, శ్రీకృష్ణానగర్, కళ్యాణ్‌నగర్, బోరబండతో పాటు 24 సబ్‌స్టేషన్‌లతో సేవలు అందిస్తున్న అధికారులు లో-వోల్టేజీ సమస్యలకు పూర్తిగా చెక్ పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

బంజారాహిల్స్ డివిజన్‌లోని 1.80లక్షల మంది వినియోగదారులకు ఇప్పటికే 9971 విద్యుత్ నియంత్రిక (ఆఖీ)లతో విద్యుత్ సరఫరా చేస్తున్న అధికారులు.. ఈ ఏడాది 42 అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేస్తున్నారు. సరఫరాలో అంతరాయం, లో వోల్టేజీ సమస్యను పూర్తిగా అధిగమించేందుకు 160 కేవీ కెపాసిటిలో 37 విద్యుత్ నియంత్రికలు.. 100 కేవీ కెపాసిటలో ఐదు ట్రాన్స్‌ఫార్మర్లు కొత్తగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే సత్వరమే అక్కడికి చేరుకుని సేవలందించేందుకు సెంట్రల్ బ్రేక్‌డౌన్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వేసవిలో డిమాండ్‌కు తగ్గట్లుగా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు.

పది మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులోకి..

వేసవిలో పెరిగే విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని సీబీడీ అధికారులు మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వేసవిలో ఆయా సబ్‌స్టేషన్‌ల పరిధిలో పది మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు తెలిపారు. వేసవి వినియోగం ఒక్కసారిగా పెరిగి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే ఆయా ట్రాన్స్‌ఫారాల వద్దకు అప్పటికప్పుడు మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు తరలించి విద్యుత్ సరఫరా గావించనున్నారు. విద్యుత్ నియంత్రికల సామర్థ్యం పెంచడంతో పాటు ఇప్పటికే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లకు మరమ్మతులు చేపడుతున్నారు. వేసవిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఈడీ హన్మంతరెడ్డి తెలిపారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న లైన్లలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు చేశామని.. లో వోల్టేజీ సమస్యను పూర్తిగా అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధం: మాజీ మంత్రి పెద్దిరెడ్డి

అమరావతి, ఫిబ్రవరి 1 రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసమేషాలు లెక్క పెడుతున్న కూటమి ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఏపీ మాజీ మంత్రి, వైసీపీ రీజినల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం కర్నూలు జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

మోసాలతో చంద్రబాబు కాలం వెల్లబుచ్చుతున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కూటమిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గత ఏడు నెలల కూటమి పాలనలో జరుగుతున్న దౌర్జన్యాలు, మోసాలు, అక్రమ కేసులను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలని నాయకులకు పిలుపునిచ్చారు. త్వరలోనే వైఎస్ జగన్‌ప్రజల్లోకి రానున్నారని వివరించారు. ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని , మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధి చేకూర్చామని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలోనూ ఆర్థిక ఇబ్బందులున్నా కూడా చెప్పిన మాట ప్రకారం ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించామని వివరించారు.

1,190 సెల్‌ఫోన్లు రికవరీ

హైదరాబాద్, ఫిబ్రవరి 1 చోరీకి గురైన 1,190 సెల్‌ఫోన్లను సైబరాబాద్ పోలీసులు రికవరీ చేసి, సంబంధిత యజమానులకు అందచేశారు. ఈ మేరకు శుక్రవారం కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ కె.నర్సింహ వివరాలు వెల్లడించారు. 'సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ ద్వారా చోరీకి గురైన సెల్‌ఫోన్లు రికవరీ చేస్తున్నట్లు.. గడిచిన 50 రోజుల్లో ఐదు జోన్ల పరిధిలో చోరీకి గురైన రూ.3.55 కోట్ల విలువైన 1,190 సెల్‌ఫోన్‌లను రికవరీ చేసినట్లు వెల్లడించారు.

అందులో మాదాపూర్ సీసీఎస్ పోలీసులు 255, బాలానగర్ 250, మేడ్చల్ 208, రాజేంద్రనగర్ 157, శంషాబాద్ 140, బాలానగర్ లా అండ్ ఆర్డర్ జోన్ పోలీసులు 113, మేడ్చల్ లా అండ్ ఆర్డర్ జోన్ పోలీసులు 41, మాదాపూర్ జోన్ పోలీసులు 16, శంషాబాద్ జోన్ పోలీసులు 10 చొప్పున సెల్‌ఫోన్లను రికవరీ చేసినట్లు వెల్లడించారు. రికవరీ చేసిన ఫోన్లను బాధిత యజమానులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్, లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగం ఉంటే పన్ను ప్రయోజనం.. మరి నిరుద్యోగుల సంగతేంది..? : శశిథరూర్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీ శశిథరూర్ స్పందించారు. మధ్య తరగతికి ప్రయోజనం చేకూరేలా పన్ను శ్లాబుల్లో మార్పులు చేయడాన్ని మెచ్చుకుంటూనే.. మరి నిరుద్యోగుల కు ఈ జీరో పన్ను తో కలిగే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన 75 నిమిషాల బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా నిరుద్యోగం, ద్రవ్యోల్బం ఊసు ఎత్తలేదెందుకు..? అని ఆయన క్వశ్చన్ చేశారు.

'ఈ బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజలపై పన్నులు తగ్గించడాన్ని బీజేపీ నేతలు గొప్పగా చెప్పుకుంటున్నారు. బడ్జెట్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే కొత్త పన్ను పాలసీతో మధ్యతరగతి ప్రజలకు మేలు చేయడం మంచి విషయమే. మరి కరెక్టుగా ఆలోచిస్తే.. మీకు వేతనం వస్తున్నట్లయితే మీరు మీరు చెల్లించే గతంలో కంటే తగ్గుతుంది. కానీ నా ముఖ్యమైన ప్రశ్న ఏమిటంటే.. మరి మీకు ఉద్యోగమే లేకపోతే తగ్గిన పన్నుతో

కేసీఆర్ అంటే హిస్టరీ.. : కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 1కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. టికెట్ కొనకుండా లాటరీ గెలిచినోడు రేవంత్ రెడ్డి. తప్పిదారి అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయిండు.. ఇక ఆగుతలేదు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. పరిగి నియోజకవర్గంలోని దాస్యా నాయక్ తండాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం కేటీఆర్ మాట్లాడారు.

మా భూములు మాకే కావాలని ఇవాళ లగచర్లలో గిరిజన రైతులు కొట్లాడుతున్నాం అంటే మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు. రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి. ఇంకో నాలుగేండ్లకు ఎన్నికలు వచ్చినప్పుడు మీ దయ ఎవరికి ఉంటే వాళ్లు గెలుస్తారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు కామన్. ఇవాళ రాష్ట్రం ఏర్పడ్డాక 10 ఏండ్లు పాలించం. కేసీఆర్ చంటి పిల్లను సాదుకున్నట్లు తెలంగాణను సాదుకున్నాం.. అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపాం. తండాలను గ్రామపంచాయతీలు చేశాం. కొత్త మండలాలు, కొత్త రెవెన్యూ డివిజన్లు, జిల్లాలు ఏర్పాటు చేసుకున్నాం. పరిపాలన ఫలాలు మీ ముంగిటకు రావాలని వికేంద్రీకరణ చేసుకున్నాం అని కేటీఆర్ తెలిపారు.

ఆఖరికి సఫాయి సిబ్బందికి కూడా పైసలు పడట్లేదు

పదేండ్ల పాటు అద్భుతంగా అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెద్దుల మాదిరిగా ముందుకు తీసుకెళ్లాం. రైతుబంధు లాంటి కార్యక్రమం దేశంలో ఎవరూ అమలు చయలేదు. ఓట్ల కోసం మేనిఫెస్టోలో పెట్టకపోయినప్పటికీ.. రూ. 73 వేల కోట్లు రైతు బంధురూపంలో, రూ. 28 వేల కోట్లు రుణమాఫీ రెండు దఫాలుగా చేశాం. నాట్లేసే సమయంలో రైతుబంధు నిధులు వేసేటోళ్లం. అప్పుడు టింగ్ టింగ్ మని చప్పుడు వచ్చేది.. ఇప్పుడు టకీటకీ అని వస్తాయని రేవంత్ రెడ్డి అంటున్నడు. కానీ పైసలు ఎవరికీ పడలేదు. తులం బంగారం, రూ. 2500, స్కూటీలు, స్కాలర్ షిప్స్, రైతుబంధు, ఆఖరికి సఫాయి సిబ్బందికి పైసలు పడట్లేదు అని కేటీఆర్ తెలిపారు.

కానీ మనకు సంస్కారం ఉంది కాబట్టి ఆయనలా మాట్లాడం. కేసీఆర్ నువ్వు కొట్టుడు కాదు.. కట్టె లేకుండా నిలబడు అంటున్నడు. సంస్కారం లేకుండా మాట్లాడుతున్నాడు. కేసీఆర్ నిలబడడం కాదు.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దేశం ముందు సమున్నంగా నిలబెట్టిండు.. కేసీఆర్ కట్టె లేకుండా నిలబడుతడు.. రేవంత్ రెడ్డి కమిషన్ తీసుకోకుండా ప్రభుత్వాన్ని నడుపు దమ్ముంటే అని కేటీఆర్ సవాల్ విసిరారు.

కేసీఆర్ కొడితే ఎట్ల ఉంటదో.. నీ పాత గురువు, ఇప్పుడు నీ గురువు తల్లిని అడుగు. కేసీఆర్‌కు, రేవంత్‌కు పోలికనే లేదు. కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ.. టికెట్ కొనకుండా లాటరీ గెలిచినోడు. తప్పిదారి అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయితే ఆగతలేదు. నీ కంటే ముందు చాలా మంది సీఎంలుగా చేశారు. కేసీఆర్ పేరును నీవు కాదు కదా.. కాంగ్రెస్ తాత జేజమ్మలు దిగివచ్చినా మరిపించలేరు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం ఈ రాష్ట్రం ఎవరు తెచ్చారంటే కేసీఆర్ అంటరు. తిట్ల పురాణం బంద్ చేయ్.. హానీమూన్ పీరియడ్ కూడా అయిపోయింది. కొత్తగా రేవంత్ రెడ్డి సీఎం అయిండు కాబట్టి ఏమన్న చేస్తడోమే అనుకున్నాం.. కానీ ఏం చేయలేదు. ఇక సినిమా ఉన్నది ముంగిట. కేసీఆర్ అసెంబ్లీకి రా అంటున్నడు రేవంత్ రెడ్డి. నీకు దమ్ముంటే లగచర్లకు రా.. నీ సంగతి ఏంటో చెప్తరు.. సెక్యూరిటీ లేకుండా రా.. నీవు వస్తవో రావో తెలియదు కానీ త్వరలోనే పక్కా కొడంగల్‌కు దండయాత్రలా వస్తాం. భాజప్తా పోయి కొడంగల్‌లో మీటింగ్ పెడుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

వ్యవసాయ రంగాన్ని విస్మరించిన కేంద్రం..

–కంద్ర బడ్జెట్ లో వ్యవసాయానికి ప్రాధాన్యత దక్కలేదు

– రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

హైదరాబాద్ ఫిబ్రవారి 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్)కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన తొలి పూర్తి బడ్జెట్ 50,65,345 కోట్లు ఉన్నప్పటికీ వ్యవసాయ రంగానికి ఆశించిన స్థాయిలో కేటాయింపులు జరగలేదు. 1,71,437 కోట్లు వ్యవసాయానికి ఇచ్చినట్లే ఇచ్చి అందులో మత్స్య శాఖను కూడా కలిపారు. వాస్తవానికి 1,27,290 కోట్లు మాత్రమే పూర్తి వ్యవసాయ రంగానికి కేటాయించారు. గత బడ్జెట్ కు ఇప్పుడు పెంచింది 5 వేల కోట్లు మాత్రమే. మొత్తం బడ్జెట్ లో కేవలం 2.51 శాతమే కేటాయింపులు జరిగాయి. పప్పులు , వంట నూనెలు, చెక్కర, మాసాల దినుసులన్నీ దిగుమతి చేసుకునే పరిస్థితి. చివరికి పసుపు కూడా పక్కదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నాం. ఈ బడ్జెట్ లో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి కొత్త ఆలోచన ఏమి లేదు. చివరికి గ్రామీణ ప్రాంతాలు, పంచాయితీలకు శిక్షణ ఇచ్చే వ్యవస్థ ఔఖీఆ భారత దేశంలోనే తెలంగాణలోనే వుంది. దాని కోసం 77 కోట్ల కేటాయించాలని ప్రతిపాదన పంపితే ఒక్క పైసా ఇవ్వలేదు.ప్రకృతి వ్యవసాయం వైపు కోటి మంది రైతులను మారుస్తామని గొప్పగా చెప్పి..బడ్జెట్లో 616 కోట్లనే కేటాయించడం బాధాకరం. పోయిన బడ్జెట్ తో పోలిస్తే 100 కోట్లే పెంచారు. మార్కెట్ ప్రకృతి పంటకు డిమాండ్ వుంది. కానీ కేంద్ర సర్కార్ బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వలేదు. గ్రామాలల్లో వ్యవసాయ కూలీల కొరత నివారణకు ఏవిధమైనప్రతి పాదన బడ్జెట్లో లేదు. 100 వెనుకబడ్డ జిల్లాలను గుర్తించి పప్పు దినుసులను పండించడానికి ప్రోత్సహిస్తామని గొప్పగా చెప్పి కేటాయింపులు వెయ్యి కోట్లేవున్నాయి. ఇవన్నీ చూస్తుంటే కేవలం కంటితుడుపుగా కనిపిస్తుంది. 2020 లో ఎంత పెద్ద ఎత్తున రైతుల ఉద్యమం హర్యానా, ఢిల్లీ శివారు ప్రాంతాల్లో జరిగితే రైతుల కోరిక ఒక్కటే ఒక్కటి మినిమమ్ సపోర్ట్ ప్రైజ్ కు చట్టబద్ధత కల్పించాలని అడిగారు. అది కూడా ఈ బడ్జెట్లో లేకపోవడం బాధాకరం. ఈ బడ్జెట్ చూస్తుంటే గతంలో ప్రవేశపెట్టిన మూడు నల్లచట్టాలు, దేశమంతటా ప్రైవేట్ మార్కెట్ తేవాలనే విధానం అంతర్గతంగా ఎన్డీయే ప్రభుత్వానికి వ్యవసాయ రంగాన్ని బడా పెట్టుబడిదారులకు అప్పగించాలనే ఉద్దేశం ఈ బడ్జెట్లో కనిపిస్తుంది. రైతు మరియు ఉత్పత్తి వ్యవస్థను ప్రోత్సహిస్తామని చెబుతూ నిధులు కేటాయించకపోవడం బాధాకరం.

ఈ బడ్జెట్‌లో ప్రజా సమస్యల కంటే రాజకీయాలకే అధిక ప్రాధాన్యం : మాయావతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 ఇవాళ పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఎస్పీ అధ్యక్షురాలు మాయవతి విమర్శలు గుప్పించారు. ఈ బడ్జెట్‌లో ప్రజా సమస్యల కంటే రాజకీయాలకే అధిక ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. ఈ మేరకు మాయవతి తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. దేశం అధిక జనాభా , ద్రవ్యోల్బణం , పేదరికం నిరుద్యోగం .. రోడ్లు , తాగునీరు విద్య (ఇటబీఇఃజీబితీనీని), వైద్యం లాంటి కనీస సదుపాయాల కొరత తదితర సమస్యలను ఎదుర్కొంటున్నదని, కేంద్ర బడ్జెట్‌లో ఇవేవీ ప్రస్తావనకు రాకపోవడం చాలా బాధాకరమని అన్నారు.

ఏండ్ల కొద్ది కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరించిన విధానాన్నే ఇప్పుడు బీజేపీ ప్రభుత్వాలు అనుసరిస్తూ వస్తున్నాయని మాయావతి మండిపడ్డారు. ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తే సామాన్య ప్రజలకు మేలు జరగదని అభిప్రాయపడ్డారు.

లక్ష డప్పుల లాంగ్ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లి, ఫిబ్రవరి 1: ఎస్సీ రిజర్వేషన వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్‌తో సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో లక్ష డప్పులు వేల గొంతులతో మాదిగల మహోత్తర సాంస్కృతిక ప్రదర్శన పోస్టర్లను శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్‌లో ఆవిష్కరించారు.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా మాదిగ, ఇతర ఎస్సీ కులాలకు తీరని ద్రోహం, మోసం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకోవడానికి ఈనెల 7 న హైదరాబాద్‌లో లక్ష డప్పుల లాంగ్ మార్చ్ జరగబో తున్నది.

ఇది ప్రపంచ చరిత్రలో మునుపెన్నడూ జరగని అతిపెద్ద సాంస్కృతిక ఉద్యమం అని అందుకు మాదిగలు, ఇతర ఎస్సీ కులాలు డప్పులు, వాయిద్యాలతో సిద్ధం కావాలని నాయకులు పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు పెర్క శ్యామ్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు మామిడిపల్లి బాపయ్య, అంబాల రాజేందర్, ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ రామచంద్రం, జిల్లా అధ్యక్షులు మంథని చందు, పెద్దపల్లి మండల ఇన్‌చార్జి అంబాల నరేష్, రేణిగుంట్ల సాగర్, పెర్క సంతోష్, గుండా థామస్, కాదాసి చంద్రమౌళి, కుక్క రవి, బాసంపల్లి శ్రీనివాస్, ఉపేందర్, దాసరి సతీష్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పిటిసి రేసులో పరికపల్లి శ్రీనివాస్ గౌడ్...?

– అవకాశం కోసం యత్నాలు...

– తీవ్రంగా ఉన్న పోటీ...ఇప్పటికే అధిష్టానం పెద్దల ముందు అభ్యర్థన

– బీసీ నేతకు అవకాశమివ్వాలని కులసంఘాల డిమాండ్..?

– కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన సీనియర్ బీసీ నేత...



ఖమ్మం, ఫిబ్రవరి 1 (నేటినిజం ప్రతినిధి):అధికార పార్టీలో జెడ్పిటిసి టికెట్ల కోసం జరిగే ముమ్మర పోటీలో భాగంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేత, పెద్దమనగాల గ్రామ మాజీ సర్పంచ్, బీసీ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అవకాశం కై ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది...త్వరలో జరగనున్న జెడ్పిటిసి ఎన్నికలలో తనకు ఈసారి అవకాశం కోసం ఆయన అధి నాయకత్వం వద్ద పావులు కదుపుతున్నట్లు సమాచారం... అందుకు ఇదే అవకాశమని త్వరలో జరగబోయే జెడ్పిటిసి స్థానాలపై పార్టీలో ఉన్న పలువురు సీనియర్ నేతలు సైతం ఆశలు పెట్టుకున్నట్లు తెలిసింది...వాటిపై హస్తం పార్టీ సీనియర్ నేతలు, మేధావులు సైతం తీవ్రంగా ప్రయత్నాలు చేయడంలో నిమగ్నమయ్యారు. జెడ్పిటిసి ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ కూడా జారీకానున్నది. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేత, పెద్దమునగాల గ్రామ మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ కొనిజర్ల జెడ్పిటిసి సీటుకై ఈసారి గట్టి పట్టుదలతో ఉన్నట్లు సమాచారం.

– అంకిత భావమే అర్హత

పార్టీపట్ల ఉన్న విదేయత, భక్తి, అంకితభావమే అర్హతగా భావించి అసంతృప్తిగా ఉన్న తనకు జెడ్పిటిసిగా అవకాశం కలిగించాలని బీసీ నేత అధిష్టానం పై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది...అందుకు బీసీ సంఘాలు కూడా ఆయన పక్షాన ప్రభుత్వాన్ని తీవ్రంగా డిమాండ్ చేస్తున్నాయి..గతంలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో అత్యధిక భారీ మెజార్టీతో పెద్దమునగాల గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిచాడు. కష్ట కాలంలో పార్టీని పట్టుకొని ఉన్న నేతగా అధిష్టానం వద్ద సైతం పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ కు మంచి పేరే ఉన్నట్లు తెలిసింది...జెడ్పిటిసి స్థానం కోసం పరికపల్లి కి ఇది బాగానే కలిసి వస్తుందని తెలుస్తుంది..

ప్రజ సేవ చేయడం ఒక అదృష్టం..!

– జిల్లా కాంగ్రెస్ నేత, మాజీ గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ గౌడ్

ఎటువంటి రాజకీయ అనుభవం లేని తనకి గ్రామ సర్పంచ్ గా పోటీ చేసే అవకాశం లభించినందున పోటీ చేశానని తెలిపారు. గ్రామ ప్రజలు పట్టంకట్టి అత్యధిక భారీ మెజారిటీతో గ్రామ సర్పంచ్ గా గెలిపించారని తెలిపారు. ప్రజలకు ప్రజాసేవ చేయడం తనకు ఎంతో ఇష్టమని అదృష్టమని పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో, అవకాశంతో రాజకీయంగా ఎంతో నేర్చుకున్నాను అని అన్నారు. ప్రజలకు పథకాలపై, వివిధ కార్యక్రమాల పై అవగాహన కల్పించానని పెద్దమునగాల గ్రామ సర్పంచ్ పదవి ని దేవుడిచ్చిన అదృష్టంగా భావించానని తెలిపారు. పెద్దమునగాల గ్రామాన్ని అభివృద్ధి చేయాలని తలంచిన తనకు పెద్ద మునగాల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యుల, గ్రామ ప్రజల, శ్రేయోభిలాషుల సహకారంతో మొదటిసారిగా రాజకీయ రంగ ప్రవేశం చేయడం జరిగినదన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో అత్యధిక భారీ మెజారిటీ తో పెద్దమునగాల గ్రామ సర్పంచ్ గా ప్రజల ఆశీస్సులతో విజయం సాధించడం జరిగినదన్నారు. అసలు ఎటువంటి రాజకీయ అనుభవం లేని నాకు కొన్ని ఆటుపోట్లు ఎదురైనప్పటి కీ నేను గెలిచిన నాటి నుండి గ్రామ ప్రజల మధ్యలో వారి ఇంటిలో మనిషిగా అందరితో ప్రేమగా పలకరిస్తూ ఐదు సంవత్సరాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగినదన్నారు. మిగతా పంచాయితీలతో పోటీపడి గ్రామ అభివృద్ధి పనులు, ఆర్థిక సహాయములో గానీ, శానిటేషన్ విభాగంలో గాని, వీధిలైట్ల విషయంలో కానీ, మంచినీరు ఇప్పించడంలో గాని ఎక్కడ కూడా కాంప్రమైస్ కాకుండా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎప్పుడు పనులలో పోటీ పడుతూ పనులు చేపిస్తూ ఉండేవాడినని తెలిపారు. గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగినదని పేర్కొన్నారు. గ్రామం లో ప్రతి గల్లి గల్లి లో ఎప్పటికప్పుడు తిరుగుతూ ప్రజలలో మమేకమై ఉండడం జరిగినదని, కరోనా సమయంలో గ్రామ ప్రజలకు ధైర్యం ఇస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయడం జరిగినదని తెలిపారు. దోమల మందు, బ్లీచింగ్ పౌడర్, పాగింగ్ ఎప్పటికప్పుడు శానిటేషన్ చేపించడం జరిగింది. ఈ ఐదు సంవత్సరాల పాలనలో పెద్ద మునగాల గ్రామపంచాయతీ లో ప్రజల మేలు మరవలేనిదని అవకాశం ఇస్తే మళ్లీ జెడ్పిటిసి గా పోటీ చేస్తానని ప్రజల ఆశీస్సులు ఉన్నంతకాలం ప్రజా సేవ చేస్తానని ఆయన పేర్కొన్నారు.

నియంత్రణల తొలగింపే ఆర్థికసర్వే 2024-25 అంతర్గత ఇతివృత్తమన్న ప్రవేశిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ ఆర్థిక సర్వే 2024-25 ప్రవేశిక (ప్రిఫేస్)ను ఈ రోజు పార్లమెంటుకు సమర్పించారు. ఇదివరకు ఎన్నడూ చూసి ఎరుగని ప్రపంచ సవాళ్ల నడుమ ఆర్థిక వృద్ధినీ, ఉద్యోగకల్పనను చెప్పుకోదగ్గ స్థాయిలో పెంచడానికి ప్రభుత్వ నియంత్రణలను తగ్గించడం ద్వారా పరిపాలన పట్ల తాత్విక దృక్పథాన్ని అనుసరించాలని ఆర్థిక సర్వే ఉపోద్ఘాతంలో పేర్కొన్నారు.

ప్రభుత్వం ఊహించిన దానికన్నా శరవేగంగా ప్రపంచం మార్పులకు లోనవుతోందని, 2024 సంవత్సరంలో ప్రపంచం అంతటా, ముఖ్యంగా ఐరోపాలో, మూడు ప్రధాన ప్రజాస్వామ్య దేశాలైన భారత్, అమెరికా, ఇండొనేషియాల్లో ఎన్నికల నేపథ్యంలో... రాజకీయ, ఆర్థిక అనిశ్చితులు చోటుచేసుకొన్నాయనీ సర్వే పీఠికలో అభిప్రాయపడ్డారు.

నియమాల తొలగింపు ఉద్దీపనను అందించగలుగుతుంది

"ఇప్పుడు అనుసరిస్తున్న మార్గం నుంచి వైదొలగి, వ్యాపార సంస్థలు వాటి ముఖ్య లక్ష్య సాధనపై తమ దృష్టిని కేంద్రీకరించగలిగేటట్లుగా వాటికి దేశంలోని అన్ని ప్రాంతాల ప్రభుత్వాలూ అనుమతినిస్తే అది చెప్పుకోదగ్గ తోడ్పాటును అందించగలుగుతుందని, అలా చేస్తే నవకల్పనల (ఇన్నొవేషన్స్)ను, పోటీతత్వాన్నీ ప్రోత్సహించవచ్చని" ఆర్థిక సర్వే చెబుతోంది.

మన దేశ జనాభాలో కష్టపడి పనిచేసే వయోవర్గం వారు అధికంగా ఉన్నందువల్ల ప్రయోజనాలను అందుకోవాలంటే అందుకోసం భావి రెండు దశాబ్దాల్లో వృద్ధి సగటును పెంచడానికి డీరెగ్యులేషన్ స్టిమ్యులస్‌ను (నియమాల తొలగింపు రూపేణా ఓ ఉద్దీపనాన్ని ఇవ్వడం) సర్వే సూచించింది.

నష్టభయం (రిస్క్) ఎదురవగల నియమావళిని అమలుపరచడానికి ప్రభుత్వం సిద్ధపడి, 'నిరపరాధి అని రుజువు కానంత వరకు దోషి'గా ప్రతిపాదిస్తున్న సూత్రాన్ని 'దోషిగా రుజువయ్యేంత వరకు నిరపరాధి' అని నిబంధనలలో మార్పును చేయాలని కూడా సర్వే కోరింది. దుర్వినియోగాన్ని నివారించడానికి అమలుపరుస్తున్న షరతులకు మరిన్నింటిని జతకలపడం వాటిని అర్థం చేసుకోవడాన్ని కష్టంగా మార్చివేస్తుందనీ, పదేపదే నిబంధనలు తీసుకురావడం వల్ల పరిస్థితి జటిలమై, ఆ నిబంధనలను వాటిని ప్రవేశపెట్టిన ఉద్దేశాలకు, పరమార్థానికీ దూరం చేసేశాయని వ్యాఖ్యానించింది.

పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసి దాని తాలూకు ప్రయోజనాలను పొందాలంటే నమ్మకం పునాదిగా ఉండే సమాజాన్ని ఆవిష్కరించడం అవసరం. ఇది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంతోపాటు, 90వ దశకంలో బెంగళూరులో ఎదిగిన అంకుర సంస్థల వ్యవస్థలతో సమానమైందేనంటూ సర్వే అభివర్ణించింది. ఇదే జరిగితే, "భారతదేశ ప్రజానీకం సవాళ్లకు ఎదురీది, ఆ సవాళ్లను 2047కల్లా వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన భారతదేశం) దిశగా పయనించడంలో తమకు లభించిన అవకాశాలుగా మార్చుకోగలుగుతుంద"న్నది.

వ్యూహాత్మక పెట్టుబడులకు బాటను పరచడం

అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధి చెందిన, వృద్ధి లోకి వస్తున్న మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థలు రూపొందిన క్రమంలో, ప్రపంచదేశాలలో వ్యాపారం అమాంతం పురోగమించే దశను దాటిపోయామనీ, భారత్ పోటీపడే, నవకల్పన ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మారాలంటే దేశ, విదేశ పెట్టుబడులను మరింత ఎక్కువగా ఆకర్షించడానికీ, ప్రోత్సహించడానికీ, వాటికి మార్గాన్ని సుగమం చేయడానికీ సకల విధాలుగానూ ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందనీ సర్వే తెలిపింది. దేశంలో సరఫరా హారం సామర్థ్యాన్నీ, దృఢత్వాన్నీ పటిష్టపరచడానికి ప్రైవేటు రంగం వ్యూహాత్మకంగా పెట్టే పెట్టుబడులు దీర్ఘకాలంలో దేశానికి చేయూతను అందించగలుగుతాయని కూడా సర్వే సూచించింది.

సర్వే పీఠిక ప్రపంచ సవాళ్లను గురించి ప్రస్తావిస్తూ, రాబోయే కాలంలో దేశం వెలుపలి వృద్ధి కారకాల కంటే దేశీయ వృద్ధి చోదకాలే కాస్త అధిక ప్రాముఖ్యం కలిగి ఉంటాయంది.

వాతావరణ మార్పు, ఇంధన వినియోగంలో నూతన పద్ధతుల వైపు మళ్లడం

వాతావరణ మార్పుల నేపథ్యంలో పోటీతత్వాన్ని పెంచుకోవడంలో ఇంధనాన్ని తక్కువ ఖర్చులోనే సమకూర్చే, ఇంధన భద్రతను కల్పించే ప్రభుత్వ విధానాల పాత్ర చాలా ముఖ్యం అని సర్వే ప్రధానంగా చెప్పింది. సంప్రదాయ శిలాజ జనిత ఇంధన వనరుల వినియోగం నుంచి కొత్త పద్ధతులలోకి మారడానికి భారత్ తనదైన సొంత బాటను ఏర్పరచుకోవాలనీ, విద్యుత్తు వాహన రంగం (ఈవీ) ఆర్థికంగా మేలైందనీ, పునర్వినియోగ శక్తి, బొగ్గు విస్తారంగా లభ్యం అవుతున్నాయనీ వివరించింది. మరింత ముఖ్యమైన విషయం ఏమిటంటే, లాభసాటి అయిన రీతిన ఇంధన మార్పు దిశగా పయనించడానికి ఇండియాకున్న అపార జనాభా, పరిమిత భూ లభ్యతలను దృష్టిలో పెట్టుకొని చూసినప్పుడు ప్రజారవాణా మరింత సమర్థ ప్రత్యామ్నాయమని సర్వే విశ్లేషించింది.

ఇంధన భద్రత, ఇంధన వనరుల వినియోగం రంగంలో భారత్ ఆవిష్కరించాలనుకుంటున్న ప్రణాళికలు భౌగోళిక అశక్తతలను లెక్కలోకి తీసుకోవాలనీ, కీలక దిగుమతుల విషయంలో బయటి వనరులపై ఎక్కువగా ఆధారపడడాన్ని భారత్ మానుకోవాలనీ సర్వే తెలిపింది. ఉద్గారాలను తగ్గించుకోవాలనే ధ్యాసకన్నా సరికొత్త పద్ధతులను అనుసరించడంపైన భారత్ శ్రద్ధ తీసుకోవాలనీ సర్వే సూచించింది.

విద్య, నైపుణ్యాలను నేర్పించడం

కృత్రిమ మేధ, నైపుణ్యాల సాధన వంటి ఆధునిక సాంకేతికత ప్రయోజనాలను దేశ యువత అందిపుచ్చుకోవాలనీ, యువత సాంకేతిక పురోగతుల విషయంలో ఒక అడుగు ముందే ఉండేటట్టు చూసి ఉద్యోగకల్పనపై ప్రతికూల ప్రభావాన్ని కనీస స్థాయికి తగ్గించడానికి గాని, లేదా పూర్తిగా తొలగించడానికి గాని యువతకు శక్తిని విద్యయే అందించాలి అనీ సర్వే చెప్పింది. ప్రైవేటు రంగంలోనవకల్పన (ఇన్నొవేషన్)కూ, వృద్ధిలోకి వచ్చేందుకు ఎక్కువ అవకాశాలున్న రంగాలలో పరిశోధన-అభివృద్ధి (ఆర్ అండ్ డీ)కీ ఉత్తేజాన్ని ఇవ్వడానికి రూ.1 లక్ష కోట్ల ఆర్థిక సహాయ మూలనిధితో దేశవ్యాప్తంగా అగ్రగామి విద్యాబోధన సంస్థల్లో శ్రేష్ఠత్వ సాధనకు గాను కృత్రిమ మేధ కేంద్రాలను (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ సెంటర్స్ ఫర్ ఎక్స్‌లెన్స్.. సీఓఈ) ఏర్పాటు చేయాలని కూడా సర్వే సూచించింది.

కృత్రిమ మేధ

ఈ సర్వే కృత్రిమ మేధ (ఏఐ) విషయంలో సర్వే సమతుల దృష్టికోణాన్ని పాటించింది. పిడుక్కీ బియ్యానికీ ఒకటే మంత్రంలా ఏఐ అన్నింటికీ వర్తించదు. అలాగే అన్ని దేశాలకూ అది సమానంగా వర్తించదు. ముఖ్యంగా శ్రమశక్తి సమృద్ధిగా ఉన్న భారత్ వంటి దేశానికి కూడా ఇదే సూత్రం అని సర్వే పేర్కొంది.

మంచి తిండి: ఆరోగ్యవంతమైన జీవనం

కొవ్వు, ఉప్పు, చక్కెర స్థాయిలు అధికంగా (హెచ్ఎఫ్ఎస్ఎస్) ఉంటున్న అల్ట్రా-ప్రాసెస్‌డ్ ఫూడ్స్ సేవనం దేశంలో పెచ్చుపెరుగుతూ ఆందోళనకర స్థాయిలకు చేరుకొంటున్న నేపథ్యంలో దేశంలో యువతీయువకుల్లో ఉన్న అపార శక్తి నుంచి సత్ఫలితాల్ని పొందాలంటే వారి మానసిక, భావోద్వేగ, భౌతిక అవసరాలను తీర్చడం కోసం వస్తువుల తయారీలో ప్రామాణిక నియమాలను తు.చ. తప్పక అమలుపరచేలా చూడాలని సర్వే హితవు పలికింది. ఈ విధమైన పోకడను అడ్డుకోవాలంటే ప్రపంచవ్యాప్తంగా స్వీయ నియంత్రణను పాటించినా ఏమంత పెద్ద ఫలితాలు లభించలేదని సర్వే వెల్లడించింది.

మహిళలకు, రైతులకు, యువతతోపాటు పేదలకు విధానాల పరంగా ప్రాధాన్యం

అభివృద్ధి ఫలాలు సమాజంలో అన్ని వర్గాలకు అందేలా చూడాలంటే ఆర్థిక కార్యకలాపాల్లో మహిళలకు, రైతులకు, యువతకు, పేదలకు మరింతగా ప్రాతినిధ్యం ఉండేలా చూడడం కీలకం అని సర్వే చెప్పింది. యువతపరంగా చూసినప్పుడు, విద్య బోధన, నైపుణ్యాలను అలవర్చడం, వారి శారీరక, మానసిక ఆరోగ్య రక్షణపై దృష్టి పెట్టాలంది. పేదలను వలయం అంచుల నుంచి ఆర్థిక కార్యకలాపాల కేంద్ర స్థానం వద్దకు తీసుకురావడానికి గాను వారికి సాధికారతను కల్పించడం ద్వారా వారి ఆదాయాన్నీ, జీవన ప్రమాణాలనూ పెంచాలని సర్వే చెప్పింది. పేద ప్రజల జీవనోపాధులను, అవకాశాలనూ మెరుగుపరచడానికి నిర్దిష్ట మద్దతును అందించాలంది. మహిళల విషయంలో, వారికి అనుకూలంగా ఉండే చర్యలను తీసుకోవడంతోపాటు శ్రమశక్తిలో వారి ప్రాతినిధ్యానికి అడ్డుగా నిలుస్తున్న చట్టపరమైన, నియమాల పరమైన అవరోధాలను తొలగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాతకు సర్వే సలహా ఇచ్చింది.

పారిశ్రామిక కార్యకలాపాలు

'వ్యాపార నిర్వహణలో సౌలభ్యం' (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) ప్రమాణాల సాధనలో మంచి మార్కులను తెచ్చుకొన్న రాష్ట్రాలకూ, పారిశ్రామిక కార్యకలాపాల విస్తరణకూ మధ్య చక్కని పరస్పర సంబంధం ఉందని సర్వే తెలిపింది. అభివృద్ధి కోసం తపిస్తున్న రాష్ట్రాలు వాటి పారిశ్రామికీకరణ సంబంధిత స్కోరును పెంచుకోవాల్సిన అవసరం ఉందని కూడా సర్వే పేర్కొంది.

ప్రభుత్వం చొరవ తీసుకొని ఎయిర్ కండీషనర్ల రంగంలో ఉత్పత్తితో ముడిపెట్టిన ప్రోత్సాహకాల పథకాన్ని (పీఎల్ఐ స్కీము) అమలులోకి తీసుకురావడంతో దేశీయ ఉత్పాదకత మంచి ఫలితాలను ఆవిష్కరించిన సంగతిని కూడా సర్వే ప్రముఖంగా ప్రస్తావించింది.

దేశం బయటి నుంచి ఎదురయ్యే సవాళ్లు

సమీప భవిష్యత్తులో భారతదేశం ఎదుర్కోబోయే సవాళ్లను కూడా ఈ సర్వే అంచనా వేసింది. ఆంక్షలను విధించేందుకు అవకాశాలున్న వ్యాపార విధానాల వల్ల ఎదురయ్యే ముప్పు ఆ సవాళ్లలో ఒకటి. ఈ తరహా విధానాలు మన దేశ ఎగుమతులను కుదించేయడంతోపాటు కరెంట్ ఖాతా లోటును పెంచేయగలవు.

అయోధ్య రామ మందిరం ను దర్శించుకున్న కోపూరి సత్యనారాయణ గౌడ్

భారతీయ తీర రక్షక దళం (ఐసీజీ) వ్యవస్థాపక దినోత్సవం.. ఐసీజీ విశిష్ట సేవలను అందిస్తోంది: ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1భారతీయ తీర రక్షక దళం (ఐసీజీ) వ్యవస్థాపక దినోత్సవం ఈ రోజు. ఈ సందర్భంగా మన విశాల కోస్తాతీరాన్ని కాపాడడంలో ఈ దళం కనబరుస్తున్న సాహసానికీ, అంకితభావానికీ, నిరంతర నిఘాకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ దళాన్ని ప్రశంసించారు. నౌకావాణిజ్యానికి భద్రతను అందించడం మొదలు విపత్తు వేళల్లో రంగంలోకి దిగి అవసరమైన సహాయక చర్యలను చేపట్టడం, దొంగ రవాణాను కార్యకలాపాలను అరికట్టడం, పర్యావరణ పరిరక్షణ చర్యలను తీసుకోవడం వరకు.. సాగర జలాలకు రక్షణను అందిస్తూ, సాగర జలాలన్ని సరిహద్దులకు, మన ప్రజలకు అభయాన్నిస్తోందని శ్రీ మోదీ అన్నారు.

సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ప్రధాని ఒక సందేశాన్ని పొందుపరుస్తూ ఇలా పేర్కొన్నారు:

"ఈ రోజు, భారతీయ తీర రక్షక దళం (ఐసీజీ) వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా, మన విశాల కోస్తాతీరాన్ని కాపాడడంలో ఈ దళం కనబరుస్తున్న సాహసానికీ, అంకితభావానికీ, నిరంతరాయ నిఘాకు గాను మనం ప్రశంసలు అందిద్దాం.

కేంద్ర బడ్జెట్‌లో యువతను విస్మరించారు : తాండ్ర సదానందం

పెద్దపల్లి , ఫిబ్రవరి 1కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో యువతకు ఎలాంటి ప్రాధాన్యం లేకుండా పోయిందని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం విమర్శించారు. శనివారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై స్పందించారు.

ఈ బడ్జెట్‌లో రైతులు, పేదలు, మహిళలు, యువతపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు పెట్టి యువతను మళ్లీ మోసం చేశారన్నారు. మోదీ గ్యారెంటీల్లో ఈ పది సంవత్సరాలు చూస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల చొప్పున 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి.

ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్నవాటినే తొలగిస్తున్నారని ఆరోపించారు. ఈ బడ్జెట్‌ను చూస్తే యువతపై సవతి తల్లి ప్రేమ కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్నారు. కేవలం రాజకీయ లబ్ధికోసమే బడ్జెట్‌ను రూపొందించారని, ఇది సామాన్యులకు ఎలాంటి మేలు చేయదన్నారు.

దేశ అభివృద్ధి ప్రయాణంలో వ్యవసాయమే తొలి చోదక శక్తి: బడ్జెట్ 2025-26

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1వ్యవసాయ రంగం దేశాభివృద్ధికి తొలి చోదక శక్తిగా పేర్కొంటూ, కేంద్ర బడ్జెట్ 2025-26ను కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ నేడు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయ వృద్ధి, ఉత్పాదకతను వేగవంతం చేయడానికి పలు చర్యలను ప్రకటించగా, ఇవి రైతులకు ప్రయోజనం చేకూర్చనున్నాయి.

బీహార్ లో మఖానా బోర్డును ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించిన శ్రీమతి సీతారామన్, ఇది మఖానా ఉత్పత్తి, ప్రాసెసింగ్, విలువ జోడింపు, మార్కెటింగ్ ను మెరుగుపరుస్తుందని, అలాగే ఈ రంగంలో నిమగ్నమైన ప్రజలను రైతు ఉత్పత్తి దారుల సంస్థలు (ఎఫ్ పిఒ) గా నిర్వహించడానికి మద్దతు ఇస్తుందని చెప్పారు. మఖానా బోర్డు రైతులకు సహాయ సహకారాలు, శిక్షణను అందించడంతో పాటు, సంబంధిత ప్రభుత్వ పథకాల ద్వారా వారికి లభించాల్సిన ప్రయోజనాలు వారికి చేరేలా కృషి చేస్తుందని ఆమె తెలిపారు.

పరిశోధనలను మరింత బలోపేతం చేయడానికి దిగుబడి పెంచడానికి, కీటకాల నిరోధకత, వాతావరణ అనుకూలత కలిగిన విత్తనాల అభివృద్ధి, విస్తరణ లక్ష్యంతో అధిక దిగుబడినిచ్చే విత్తనాల జాతీయ మిషన్‌ను ప్రారంభించనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. అలాగే, జూలై 2024 తర్వాత ప్రవేశించిన 100కి పైగా విత్తన రకాల వాణిజ్య లభ్యతను పెంచడం కూడా ఈ మిషన్ లక్ష్యం.

జన్యు వనరుల సంరక్షణకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు మద్దతు అందిస్తూ, భవిష్యత్ ఆహార, పోషక భద్రత కోసం 10 లక్షల జర్మ్‌ప్లాసం లైన్లతో రెండో జీన్ బ్యాంక్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు.

'పత్తి ఉత్పాదకత మిషన్' ను ప్రకటిస్తూ, శ్రీమతి సీతారామన్ ఈ ఐదేళ్ల మిషన్ పత్తి రైతుల ఉత్పాదకతను, సుస్థిరత్వాన్ని పెంచడంలో ప్రాధాన్యతను ఇవ్వడంతో పాటు, పొడవు పింజ పత్తి రకాలను ప్రోత్సహిస్తుందని చెప్పారు. రైతులకు ఉత్తమ శాస్త్రీయ, సాంకేతికత మద్దతు అందించడం ద్వారా ఈ మిషన్ లక్షలాది మంది పత్తి రైతులకు ప్రయోజనం కలిగించనుంది, టెక్స్‌టైల్ రంగం కోసం ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ 5ఎఫ్ విజన్ కు అనుగుణంగా, ఈ మిషన్ రైతుల ఆదాయాలను పెంచడానికి సహాయపడుతుందని, అలాగే లదేశ సంప్రదాయ జౌళి రంగాన్ని పునరుజ్జీవింపజేయడానికి నాణ్యమైన పత్తి రకాలను నిరంతరం అందించడానికి దోహదపడతుందని మంత్రి అన్నారు.

సుమారు 7.7 కోట్ల మంది రైతులు, మత్స్యకారులు, పాడి రైతులకు స్వల్పకాలిక రుణాలను సులభతరం చేయడంలో కిసాన్ క్రెడిట్ కార్డుల (కెసిసి) ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, సవరించిన వడ్డీ రాయితీ పథకం కింద కెసిసి ద్వారా తీసుకునే రుణ పరిమితిని రూ. 3 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు.

అసోంలోని నామ్ రూప్ లో 12.7 లక్షల మెట్రిక్ టన్నుల వార్షిక

సామర్థ్యంతో యూరియా ప్లాంట్ ను ఏర్పాటు చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు.

ఇది యూరియా సరఫరాను మరింత పెంచుతుందని, తూర్పు ప్రాంతంలో ఇటీవలే తిరిగి తెరిచిన మూడు యూరియా ప్లాంట్లతో పాటు యూరియా ఉత్పత్తిలో ఆత్మనిర్భరతను సాధించడానికి సహాయపడుతుందని ఆమె పేర్కొన్నారు.

రూ. 60 వేల కోట్ల విలువైన సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులతో చేపలు, రొయ్యల ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలో రెండో స్థానంలో ఉందని పేర్కొంటూ,అండమాన్,నికోబార్, లక్షద్వీప్ లపై ప్రత్యేక దృష్టి సారించి భారత ప్రత్యేక ఆర్థిక ప్రాంతం (ఈఈజడ్) నుంచి, అధిక సముద్ర ప్రాంతం నుంచి సుస్థిర చేపల పెంపకానికి అనువైన యంత్రాంగాన్ని ప్రభుత్వం తీసుకువస్తుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

ఇది సముద్ర రంగంలో ఇంతవరకు నిబిడీకృతంగా సామర్థ్యాన్ని వెలికి తీస్తుంది.

మే నెలలో రైతు భరోసా అందిస్తాం -చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి 1 మే నుంచి రైతు భరోసా ఇస్తామని తెలిపారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు . ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ సందర్భంగా నేడు ఆయన అన్నమయ్య జిల్లాలో పర్యటించారు. ఈ సంబేపల్లి మండలం మోటకట్లలో లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. పెన్షన్ లబ్ధిదారులతో సీఎం మాటామంతీ నిర్వహించారు. సంబేపల్లి క్రాస్ రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.

గత వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులో 53 రోజులు జైల్లో పెట్టిందని అన్నారు. భయం అనేది తన జీవితంలో లేదని చెప్పారు. వందదేశాల్లో తన అరెస్ట్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేశారని గుర్తుచేశారు. వర్క్ ఫ్రమ్ హోంను నైబర్‌హుడ్ హోంగా చేస్తామని స్పష్టం చేశారు. ఏ పంటకు రేటు పడిపోయినా ఆదుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదని తెలిపారు. తంబళ్లపల్లి నుంచి రాయచోటికి కెనాల్ రావాలని అన్నారు. రాయలసీమ ఈ స్థాయిలో ఉందంటే దానికి స్ఫూర్తి ఎన్టీఆర్ అని చెప్పారు. రాయలసీమకు ప్రాజెక్టులు కట్టిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. పోలవరాన్ని గోదావరిలో ముంచేశారని ఆరోపించారు. పోలవరానికి అదనంగా ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉందని సీఎం చంద్రబాబు అన్నారు.

రూ. 1000 కోట్లు పెట్టి దయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నామని చెప్పారు. 2025-26 ఆర్థిక బడ్జెట్‌లో పోలవరానికి రూ.12వేల కోట్లు మంజూరు చేశారని చంద్రబాబు తెలిపారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తిచేస్తామన్నారు. గత జగన్ ప్రభుత్వం ఏపీని నాశనం చేసిందని ఆరోపించారు. అప్పుడు హైదరాబాద్‌ను అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. తన మాట మీద నమ్మకంతో అమరావతి రైతులు భూములు ఇచ్చారని చెప్పారు. సంపద వల్ల ఆదాయం వస్తుందని తెలిపారు. 44 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నామని అన్నారు. పెన్షన్ పెంచిన ఘనత మనదేనని సీఎం తెలిపారు. 2025-26 ఆర్థిక బడ్జెట్‌లో పోలవరానికి.. రూ.12వేల కోట్లు మంజూరు చేశారని చెప్పారు.

పెన్షన్ ఉత్పత్తుల నియంత్రణ, సమన్వయం, అభివృద్ధికి ఫోరం ఏర్పాటు: కేంద్ర బడ్జెట్ 2025-26



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12025-26 కేంద్ర బడ్జెట్‌ను ఈరోజు పార్లమెంటులో ప్రవేశపెడుతూ, రాబోయే ఐదేళ్లలో మన వృద్ధి సామర్థ్యాన్ని, ప్రపంచంతో పోటీతత్వాన్ని పెంపొందించే ఆరు రంగాల్లో గణనీయమైన మార్పులే లక్ష్యంగా సంస్కరణలను ప్రారంభించడం తమ ప్రధాన ఉద్దేశమని కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి వ్యాఖ్యానించారు.

వీటిలో ఒకటి ఆర్థిక రంగం, దీనిలో బీమా, పెన్షన్లు, ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందాలు (బీఐటీ) మొదలైన రంగాలు భాగంగా ఉంటాయి.

బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు

బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిధిని ప్రస్తుతం ఉన్న 74శాతం నుండి 100శాతానికి పెంచినట్లు శ్రీమతి నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రీమియం మొత్తాన్ని పూర్తిగా భారత్‌లో పెట్టుబడి పెట్టే కంపెనీలకు ఈ పరిధి పెంపు వర్తిస్తుందని ఆమె పేర్కొన్నారు. విదేశీ పెట్టుబడులకు సంబంధించి ప్రస్తుతం అమలులో ఉన్న రక్షణ నియమాలు, షరతులను సమీక్షించి వాటిని సరళీకరిస్తామని ప్రకటించారు.

పెన్షన్ రంగం

పెన్షన్ ఉత్పత్తుల నియంత్రణాత్మక సహకారం, అభివృద్ధి కోసం ఒక ఫోరంను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి వివరించారు.

కేవైసీ సరళీకరణ

కేవైసీ ప్రక్రియను సరళీకృతం చేయడంపై గతంలో చేసిన ప్రకటనను అమలు చేయడానికి, పునరుద్ధరించిన సెంట్రల్ కేవైసీ రిజిస్ట్రీని ఈ ఏడాది ప్రారంభిస్తామని శ్రీమతి నిర్మలా సీతారామన్ తెలిపారు. కాలానుగుణంగా నవీకరించడానికి క్రమబద్ధీకరించబడిన వ్యవస్థను కూడా అమలు చేస్తామన్నారు.

కంపెనీల విలీనం

కంపెనీ విలీనాలను త్వరితగతిన ఆమోదించడానికి అవసరమైన విధానాలను హేతుబద్ధీకరిస్తామని కేంద్ర ఆర్థికమంత్రి తెలిపారు. ఫాస్ట్-ట్రాక్ విలీనాల పరిధిని కూడా విస్తృతం చేసి, ప్రక్రియను సులభతరం చేస్తామని ఆమె ప్రకటించారు.

ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందాలు

సుస్థిరమైన విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడానికి అలాగే 'ముందుగా భారత్ అభివృద్ధి (ఫస్ట్ డెవలప్ ఇండియా)' స్ఫూర్తితో, ప్రస్తుత బీఐటీ నమూనాను పునరుద్ధరించి, పెట్టుబడిదారులకు మరింత అనుకూలంగా మారుస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు.

'వృద్ధి కూడళ్లుగా నగరాలు' కార్యక్రమం కోసం రూ.1లక్ష కోట్లతో 'అర్బన్ ఛాలెంజ్ ఫండ్'

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1దేశంలోని నగరాలను 'వృద్ధి కూడళ్లు'గా రూపుదిద్దే కార్యక్రమం కోసం రూ.1 లక్ష కోట్లతో 'అర్బన్ ఛాలెంజ్ ఫండ్' పేరిట ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తామని కేంద్ర ఆర్థిక-కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పార్లమెంటులో ఈ రోజు 2025-26 బడ్జెట్ సమర్పణ సందర్భంగా ఆమె ఈ మేరకు వెల్లడించారు. అలాగే గత జూలై నెల బడ్జెట్‌లో ప్రతిపాదించిన 'నగరాల సృజనాత్మక ఆచరణాత్మక ప్రాజెక్టుల మొత్తం వ్యయంలో 25 శాతందాకా సొమ్ము ఈ నిధి ద్వారా సమకూరుతుందని, మరో 50 శాతాన్ని బాండ్లు, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పిపిపి) పద్ధతిలో సమకూర్చుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. దీనికి సంబంధించి 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.10,000 కోట్లు కేటాయించే ప్రతిపాదన ఉందన్నారు.

ప్రాథమిక భూగోళ-ప్రాదేశిక మౌలిక సదుపాయాలు-సమాచార నిధి రూపకల్పన కోసం 'నేషనల్ జియోస్పేషియల్ మిషన్' ఏర్పాటు చేయనున్నట్లు ఈ బడ్జెట్ ప్రతిపాదించింది. 'పిఎం గతిశక్తి' పథకం ద్వారా భూమి రికార్డుల ఆధునికీకరణ, పట్టణ ప్రణాళికలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రూపకల్పనలో ఈ మిషన్ తోడ్పడుతుందని వెల్లడించింది.

దేశంలోని పట్టణ పేదలు, దుర్బల వర్గాలకు చేయూతపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారిస్తుందని శ్రీమతి సీతారామన్ తెలిపారు. ఇందులో భాగంగా పట్టణ కార్మికుల సామాజిక-ఆర్థిక అభ్యున్నతి దిశగా వారి ఆదాయాల మెరుగుకు, సుస్థిర జీవనోపాధికి తోడ్పడటం ద్వారా జీవన నాణ్యత మెరుగుపరిచేలా ఒక పథకం అమలు చేస్తామని ఆమె ప్రకటించారు.

ఆన్‌లైన్ వేదికల ద్వారా ఉపాధి పొందుతున్న (గిగ్) కార్మికులు నవశకం సేవల ఆర్థిక వ్యవస్థకు ఎనలేని ఉత్తేజమిస్తున్నారని బడ్జెట్ అభివర్ణించింది. ఈ దిశగా పోషిస్తున్న పాత్రకు గుర్తింపునిస్తూ ఇ-శ్రమ్ పోర్టల్ ద్వారా గుర్తింపు కార్యులతోపాటు రిజిస్ట్రేషన్‌కు తమ ప్రభుత్వం వీలు కల్పిస్తుందని శ్రీమతి సీతారామన్ వెల్లడించారు. అంతేకాకుండా 'పిఎం జనారోగ్య యోజన' కింద ఆరోగ్య సంరక్షణ సదుపాయం కల్పిస్తామని, తద్వారా దాదాపు కోటి మందికి ప్రయోజనం కలుగుతుందని ఆమె పేర్కొన్నారు.

'పిఎం స్వానిధి' పథకంతో ఇప్పటిదాకా దేశంలోని 68 లక్షల మందికిపైగా వీధి వ్యాపారులకు లబ్ధి చేకూరిందని ఆర్థికశాఖ మంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. దీనివల్ల అనధికార రంగం నుంచి అధిక వడ్డీ భారంతో కూడిన రుణాల బెడద తప్పిందని తెలిపారు. ఈ విజయం ప్రాతిపదికగా 'స్వానిధి' పథకాన్ని బ్యాంకుల నుంచి మరింత రుణ సౌకర్యం, రూ.30,000 పరిమితితో యూపీఐ సంధానిత క్రెడిట్ కార్డుల జారీసహా సామర్థ్య వికాసానికి మద్దతిచ్చేలా ఈ పథకాన్ని పునర్వ్యవస్థీకరిస్తామని చెప్పారు.

అందుబాటు ధర-మధ్యాదాయ వర్గాల గృహ వసతి (స్వామిహ్) పథకం కింద ఆలస్యమవుతున్న ఇళ్ల నిర్మాణ ప్రాజెక్టులకు సంబంధించి ప్రత్యేక గవాక్షం ద్వారా సాయంతో 50 వేల నివాస యూనిట్ల నిర్మాణం పూర్తయిందని ఆమె ప్రకటించారు. ఈ ఇళ్లన్నిటినీ కొనుగోలుదారులకు స్వాధీనం చేశారని, ఈ ఏడాది (2025)లో మరో 40 వేల యూనిట్లు పూర్తవుతాయని తెలిపారు. తద్వారా అపార్ట్‌మెంట్ల కోసం తీసుకున్న రుణాలపై నెలవారీ వాయిదాల తోపాటు ప్రస్తుతం నివసించే ఇళ్లకు అద్దె చెల్లిస్తున్న మధ్యతరగతి కుటుంబాలకు మరింత తోడ్పాటు లభిస్తుందని చెప్పారు.

ఇది విజయవంతమైన నేపథ్యంలో 'స్వామిహ్ 2' పేరిట తాజా పథకం అమలు చేయనున్నట్లు ఆమె ప్రకటించారు. దీనిద్వారా ప్రభుత్వం, బ్యాంకులు, ప్రైవేట్ పెట్టుబడిదారుల సహకారంతో మిశ్రమ ఆర్థిక సహాయం సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. మరో లక్ష నివాస యూనిట్ల నిర్మాణం లక్ష్యంగా రూ.15,000 కోట్లతో ఈ నిధి ఏర్పాటవుతుందని వెల్లడించారు.

కేంద్ర బడ్జెట్‌లో మాటలు ఎక్కువ చేతలు.. తక్కువని కేంద్ర బడ్జెట్ రుజువు చేసింది : మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 1 నరేంద్ర మోదీ ప్రభుత్వం మాటలు ఎక్కువ.. చేతలు తక్కువని మరోసారి కేంద్ర బడ్జెట్ నిరూపించిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పొన్నాల లక్ష్మయ్య విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో కేంద్ర బడ్జెట్‌పై స్పందించారు. నిన్న రాష్ట్రపతి ప్రసంగం, నేడు కేంద్ర బడ్జెట్ చూశామన్నారు. కొద్ది మందికి లాభదాయకంగా, రాజకీయ పరంగా ఉపయోగపడేందుకు ఈ బడ్జెట్ రూపొందించారని ఆరోపించారు. గురజాడ అప్పారావు నూక్తి దేశమంటే మట్టి కాదోయ్ మనుషులోయ్ అనే నినాదాన్ని నిర్మలా సీతారామన్ ఉటంకించారని.. బడ్జెట్ మాత్రం ఆ దిశగా లేదన్నారు. మానవతా దృక్పథం ఈ బడ్జెట్‌లో లోపించిందన్నారు.

సంపన్న వర్గాలకు చెందిన బ్యాంకు రుణాలను మాఫీ చేసిన మోదీ ప్రభుత్వం నిరుపేదలకు ఈ బడ్జెట్‌లో ఏమిచ్చిందని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో రూపొందిన పథకాల స్ఫూర్తి ఈ బడ్జెట్‌లో కనిపించిందన్నారు. కేసీఆర్ మిషన్ భగీరథతో వందశాతం గ్రామాలకు తాగునీరు ఇచ్చారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో జల్ జీవన్ మిషన్ కింద వచ్చే ఎనిమిదేళ్లలో వంద శాతం గ్రామాల్లో తాగునీరు ఇస్తామంటున్నారన్నారు. కేసీఆర్ ముందు చూపుతో జిల్లాకో మెడికల్ కాలేజీ స్థాపించి సీట్ల సంఖ్యను 8500 దాకా పెంచారని గుర్తు చేశారు. కేంద్ర బడ్జెట్‌లో మెడికల్ సీట్లను పెంచుతామని ప్రకటించారన్నారు. పోలవరం గురించి రాష్ట్రపతి ప్రసంగంతో పాటు బడ్జెట్‌లో ప్రస్తావించారని.. ఏపీ పునర్విభజన చట్టంలో తెలంగాణకు ఇస్తామన్న వాటి గురించి బడ్జెట్‌లో ప్రస్తావన లేదన్నారు.

బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ సంగతి లేదని.. మూడు కోట్ల ఇండ్లు కడతామంటున్నారని.. గతంలో చెప్పిన లక్ష్యాలను చేరుకోదని.. ఇపుడు కొత్తగా ఇన్ని కోట్ల ఇండ్లు అంటే నమ్మేదెలా? అని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకం లక్ష్యాన్ని బడ్జెట్ దెబ్బతీసిందన్నారు. జీఎస్టీ ఒకశాతం తగ్గిస్తామంటే చాలా మందికి మేలు జరిగేదని.. బడ్జెట్లో రాజకీయ కోణమే ఎక్కువ కనిపించిందని విమర్శించారు. సంపన్న వర్గాల కోసమే బీజేపీ ఆలోచిస్తుందని ఈ బడ్జెట్ రుజువు చేసిందన్నారు. తెలంగాణ గత పదేళ్లలో అద్భుత ప్రగతి సాధించిందని.. ప్రగతిశీల రాష్ట్రానికి బడ్జెట్లో ఏమీ దక్కలేదన్నారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని బీఆర్ఎస్ పక్షాన ప్రజలకు వివరిస్తామన్నారు.

ఏడాదిగా కుంభ కర్ణుడిలా నిద్రపోతున్నారు

-కేసీఆర్ పై మండిపడ్డ మల్లు రవి

హైదరాబాద్ ఫిబ్రవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యాఖ్యలకు మల్లు రవి రీకౌంటర్ ఇచ్చారు. , ఏడాదిగా కుంభ కర్ణుడిలానిద్రపోతున్నారని, అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని మల్లు రవి మండిపడ్డారు. కెసిఆర్ చెప్పడం కాదు అని జనంలోకి రావాలన్నారు. ప్రతిపక్ష హోదా, కారు ఇచ్చామని ఆయన ఎందుకు బయటకు రారు అని నిలదీశారు. కాంగ్రెస్ పాలనపై బిఆర్ఎస్ వాళ్లే పోల్ పెట్టారని ఆ పోల్లో ఆ పార్టీకే ఎక్కువ ఓట్లు వచ్చాయని కెసిఆర్ అన్నారన్నారు.

సామాన్యుల పాలిట కల్పతరువు కేంద్ర బడ్జెట్

- బిజెపి శాసన సభ పక్షం నేత ఆలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్ ఫిబ్రవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్); కేంద్ర బడ్జెటు సామాన్యుల కలలను సాకారం చేసే అద్భుత బడ్జెట్ అని బిజెపి శాసన సభ పక్షం నేత ఆలేటి మహేశ్వర్ రెడ్డి. అన్నారు... పేదలు, యువత, రైతులు, మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన బడ్జెట్ ... ఇది విజనరీ బడ్జెట్ ... దేశాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టించే బడ్జెట్ ... ప్రపంచ దేశాల్లో భారత్ ను అగ్రగామిగా నిలబెట్టే బడ్జెట్ ... గ్రామీణ భారతాన్ని ప్రత్యేకించి వ్యవసాయ రంగాన్ని ఆర్థికంగా మరింత పరిపుష్టం చేసే బడ్జెట్ ... సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు ద్వారా నిరుద్యోగ సమస్యను తగ్గించడం, మహిళా సాధికారతను సాధించడం లక్ష్యాలుగా రూపొందిన బడ్జెటు ఇది ... ఇటు సంక్షేమానికి, అటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ కేంద్రం సమతుల బడ్జెటును రూపొందించింది. ఇంత ఉత్తమమైన, ఆదర్శ బడ్జెటును దేశ అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరు స్వాగతించాలి ... ఈ బడ్జెటు బాగా లేదనే వారు, ఇందులో లోపాలను వెతికే వారంతా దేశాభివృద్ధికి వ్యతిరేకులే ...

మధ్యతరగతి ప్రజలకు కేంద్రం గుడ్ న్యూస్ ... రూ. 12 లక్షల వరకు నో ట్యాక్స్ఎగుమతులపై స్పెషల్ ఫోకస్ ... ఎగుమతుల్లో 45 శాతం వరకు ఎంఎస్ఎంఇల భాగస్వామ్యం ... వచ్చే ఐదేళ్లలో రూ.లక్ష్నర కోట్ల సహాయం ... దేశీయంగా తయారీ పరిశ్రమలకు మద్దతు ... స్టార్టప్‌లను ప్రోత్సహించడమే లక్ష్యం ? క్రెడిట్ గ్యారంటీ రూ.ఐదు కోట్ల నుంచి రూ. 10 కోట్లకు పెంపుసూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మద్దతు ... రూ. 10లక్షల విలువైన క్రెడిట్ కార్డులుమొదటి సంవత్సరం 10 లక్షల కార్డులు జారీపట్టణ పేదలు, వర్తకులకు చేయూతవర్తకులకు రూ. 30 వేల పరిమితితో జఖఎ క్రెడిట్ కార్డులుఐదు లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కింద రూ. 2కోట్ల రుణాలుఆరోగ్య రంగంలో కీలక నిర్ణయాలు ... అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు 2025-26లో 200 క్యాన్సర్ సెంటర్ల ఏర్పాటు లబ్ధి చేకుర్చుతుందన్నారు.

వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత

వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ... గ్రామీణ ప్రాంతాల్లో సంపద సృష్టించడానికి చర్యలురైతుల ఆదాయాన్ని పెంచడానికి చర్యలు ...

గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి....కేశబోయిన మల్లయ్య సంఘం మండల అధ్యక్షుడు

– జీఎంపీఎస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

మహబూబాబాద్, ఫిబ్రవరి 1(నేటినిజం ప్రతినిధి): గొర్రెల

మేకల పెంపకదారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జీఎంపీఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు. శనివారం పెద్దవంగర అంబేద్కర్ చౌరస్తాలో గొర్రెల, మేకల పెంపకం దార్ల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ని మండల కమిటీతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ రెండో విడత గొర్రెల పంపిణీ నగదు బదిలీ చేయాలని, పశు వైద్యశాలలో ఖాళీలను గుర్తించి గొల్ల కురుమలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మనబోయిన యాకయ్య, మండల ప్రధానకార్యదర్శి కందుల బుచ్చన్న, ఉపాధ్యక్షులు కందుల శ్రీశైలం, కోశాధికారి కుమ్మరి రామ్మూర్తి, ముఖ్యసలహాదారులు కసరబోయిన కుమారస్వామి, కూకట్ల వీరన్న,ఎరసాని రామ్మూర్తి, ఆవుల మహేష్, భారీ విక్రమ్,సలహాదారులు నిమ్మల వీరన్న, ఊడుగుల రమేష్, కందుల యాకరాజు, వల్లె కొమురయ్య, ఉడుత వెంకన్న, గజ్జి వేణు, సోమయ్య, వెంకన్న మొదలగు వారు పాల్గొన్నారు.

జల్ జీవన్ మిషన్ కోసం బడ్జెట్ వ్యయం రూ. 67వేల కోట్లకు పెంపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1ఈరోజు పార్లమెంటులో 2025-26 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ, జల్ జీవన్ మిషన్ కోసం మొత్తం బడ్జెట్ వ్యయం రూ.67వేల కోట్లకు పెంచినట్లు కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ మిషన్‌ను 2028 వరకు పొడిగిస్తున్నట్లు ఆమె ప్రకటించారు.

2019 నుంచి భారత గ్రామీణ జనాభాలో 80 శాతం ప్రాతినిధ్యం గల 15 కోట్ల కుటుంబాలు జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రయోజనం పొందాయని శ్రీమతి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఈ మిషన్ కింద తాగునీటి కోసం కొళాయి నీటి కనెక్షన్లు అందిస్తున్నామనీ, రాబోయే మూడేళ్లలో 100 శాతం కవరేజీని సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆమె వివరించారు.

పైపుల ద్వారా గ్రామీణ ప్రాంతాలకు నీటిని సరఫరా చేయు పథకాల మౌలిక సదుపాయాల నాణ్యత, నిర్వహణపై "జన్ భాగీధారి" ద్వారా జల్ జీవన్ మిషన్ దృష్టి సారిస్తుందన్నారు. సుస్థిర, పౌర కేంద్రీకృత నీటి సేవల పంపిణీని నిర్ధారించుటకు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలతో ప్రత్యేక అవగాహన ఒప్పందాలు చేసుకోనున్నట్లు శ్రీమతి సీతారామన్ తెలియజేశారు.

విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి: జస్టిస్ నాగేశ్వరరావు

మెట్‌పల్లి, ఫిబ్రవరి 1విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జిన్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మెట్‌పల్లి పట్టణంలోని జూనియర్ కళాశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుపై దృష్టి సారించాలని, దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ అమ్మినా, వాడినా శిక్షలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థులు నేరాలకు పాల్పడవద్దని, భవిష్యత్తులో ఉద్యోగాలు వచ్చే అవకాశాలు కోల్పోతారని అవగాహన కల్పించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీస్ అధికారులు న్యాయవాదుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

వివేకానందుని పుస్తకాలను న్యాయమూర్తి విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఉత్తమ పోలీస్ సేవా పథకం పొందిన సీఐ నిరంజన్ రెడ్డి, ఇంటర్మీడియట్‌లో రాష్ట్రస్థాయి నాలుగవ ర్యాంకు సాధించిన గాయత్రితో పాటు ప్రిన్సిపాల్ లను న్యాయమూర్తి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుష్పాల లింబాద్రి, కార్యదర్శి వేణుగోపాల్, న్యాయవాదులు వెంకట నరసయ్య, వెంకటస్వామి, శ్రీనివాస్, ప్రవీణ్, శంకర్ రెడ్డి, శేఖర్, మానస, శ్రీలేఖ, ఎస్ఐ కిరణ్ కుమార్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

వేసవి విద్యుత్ డిమాండ్ తగ్గట్టు బొగ్గు సరఫరా చేయాలి : సీఎండీ ఎన్.బలరామ్

–రోజుకు 2.6 లక్షల టన్నులకు తగ్గకుండా ఉత్పత్తి, రవాణా జరగాలి

–17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి

–నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తికి ఏరియా జీఎంలు చర్యలు తీసుకోవాలి

అమరావతి, ఫిబ్రవరి 1పెరుగుతున్న విద్యుత్ అవసరాలను

దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రతీ రోజూ 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని నంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. రోజుకు కనీసం 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలని, తద్వారా బొగ్గు ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.

హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవి సమీపిస్తోండటంతో దేశంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని.. దీన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏరియాలు కూడా ప్రణాళికాబద్ధంగా ఉత్పత్తిని పెంచాలని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు.

కర్ణాటక పవర్ కార్పోరేషన్ లిమిటెడ్ నుంచి వస్తున్న డిమాండ్ మేరకు రోజుకు 11 రేకులకు తగ్గకుండా బొగ్గు సరఫరా చేయాలని, అలాగే సింగరేణితో ఇంధన సరఫరా ఒప్పందాలు ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయాలని స్పష్టం చేశారు.

బొగ్గు సరఫరా విషయంలో రైల్వే విభాగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. కొత్తగూడెం ఏరియా మెరుగైన ఉత్పత్తి సాధించడంపై ఏరియా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్న ఏరియాలు పుంజుకొని పనిచేయాలన్నారు.

బొగ్గు ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నాణ్యమైన బొగ్గును మాత్రమే వినియోగదారులకు సరఫరా చేయాలని, అలాగే ప్రతీ కార్మికుడు కూడా స్వీయ రక్షణ పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. నాణ్యత, రక్షణ విషయంలో ఏరియాలోని అన్ని స్థాయిల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.

సమావేశంలో జీఎం(కో ఆర్డినేషన్) ఎన్.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

మహాకుంభమేళాకు హాజరైన 77 దేశాల దౌత్యవేత్తలు

–త్రివేణి సంగమంలో పుణ్యాస్నానాలు

ప్రయాగ్‌రాజ్ ఫిబ్రవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాకు 77 దేశాల దౌత్యవేత్తలు హాజరై త్రివేణి సంగమంలో పుణ్యాస్నానాలు ఆచరించారు. రష్యా, ఉక్రెయిన్, అమెరికా, జపాన్, జర్మనీ, నెదర్లాండ్ , కామెరూన్, కెనడా, స్విట్జర్లాండ్, స్వీడన్, పోలాండ్, బొలీవీయా, తదితర 77 దేశాల దౌత్యవేత్తలు తొలిసారి ఇక్కడికి వచ్చారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కుంభమేళాను సందర్శించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఆయనకు స్వాగతం పలికారు. లిథువేనియా రాయబారి దయానా మికెవిసీస్ మాట్లాడుతూ తనకు భారత్‌తో ఎన్నో ఏళ్లుగా అనుబంధం ఉందని అన్నారు. అయితే కుంభమేళాలకు వెళ్లే అవకాశం ఎప్పుడూ రాలేదని , ఇప్పుడు ఈ పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు.నేపాల్ రాయబారి మాట్లాడుతూ కుంభమేళా కేవలం మతపరమైన కార్యక్రమం మాత్రమే కాదని, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని అన్నారు. దక్షిణాఫ్రికా హైకమిషనర్ అనిల్ సూక్లాల్ మాట్లాడుతూ కుంభమేళాలో తాము పాల్గొనడానికి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అనుమతిచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది తనకు జీవితాంతం గుర్తుండి పోతుందని ఆనందం వ్యక్తం చేశారు. కేవలం హిందువులే కాకుండా ప్రపంచ దేశాల ప్రజలు ఇందులో పాల్గొనడం భారత సంస్కృతి గొప్పదనాన్ని తెలియజేస్తుందన్నారు. తొక్కిసలాట సంఘటనతో అప్రమత్తమైన యోగి సర్కారు , భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు పలు చర్యలు చేపట్టింది. కుంభ్ ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా ప్రకటించింది. వీవీఐపీ, స్పెషల్ పాస్‌లను కూడా రద్దు చేస్తున్నట్టు ఆదేశాలు జారీ చేసింది.

రిటైర్డ్ ఐపీఎస్‌కు కీలక పదవి

–పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఏబీవీ

అమరావతి, ఫిబ్రవరి 1రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు చంద్రబాబు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్‌గా ఏబీవీని నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏబీ వెంకటేశ్వరరావు రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొంది.

కాగా, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏబీవీ రెండుసార్లు సస్పెన్షన్‌కు గురయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనపై ఉన్న అభియోగాలను సాక్ష్యాల్లేని కారణంగా ఇటీవలే ఉపసంహరించుకున్నారు. ఆమనపై సస్పెన్షన్ ఎత్తివేసి.. సస్పెన్షన్ కాలానికి సంబంధించిన వేతనాన్ని చెల్లించాలని ఆదేశించింది. ఇక తాజాగా ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్‌గా ఏబీ వెంకటేశ్వరరావు నియమితులయ్యారు.

బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలి

హైదరాబాద్,ఫిబ్రవరి 1 బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ ఉత్పల్ దాం కుమాం తెలిపారు. శనివారం సిరికొండ మండలంలోని రిమ్మ గ్రామస్తులకు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ద్వారా ఎంఎస్ఎంఈ, ముద్ర, పీఎంఈజీపీ బ్యాంకు లోన్లపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రజలు బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలన్నారు.సైబర్ క్రైమ్ నేరగాళ్లు మోసపూరిత మాటలతో అకౌంట్లో ఉన్న డబ్బులను కాజేస్తున్నారని, ఓటీపీలు లింకులను అపరిచిత వ్యక్తులకు చెప్పవద్దన్నారు. ఏదైనా సందేహం ఉంటే బ్యాంకుకు వచ్చి సంప్రదించాలన్నారు. ప్రజల కోసమే బ్యాంకులు పనిచేస్తున్నాయని బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ వినయ్, మాజీ సర్పంచ్ పెందూర్ అనిల్ విడ్స్, ఎన్జీవో ఆర్థిక అక్షరస్త సంస్థ కౌన్సిలర్స్ దంజీ, అరవింద్ గౌడ్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర మంత్రుల జీతాలు, పీఎంవో ఖర్చులకు బడ్జెట్‌లో రూ.1,024 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 కేంద్ర మంత్రులు, క్యాబినెట్ సెక్రటేరియట్, ప్రధానమంత్రి కార్యాలయం ఖర్చులు, ఆతిథ్యం, వినోదాల కోసం కేంద్ర బడ్జెట్‌లో రూ.1,024.30 కోట్లు కేటాయించారు.2024-25 బడ్జెట్‌లో కేటాయించిన రూ.1,021.83 కోట్ల కంటే ఇది కొంచెం ఎక్కువే. రాబోయే ఆర్థిక సంవత్సరంలో కేంద్ర మంత్రుల ఖర్చుల కోసం రూ.619.04 కోట్లు కేటాయించారు. 2024-25లో ఇది రూ.540.95 కోట్లుగా ఉంది. క్యాబినెట్ మంత్రులు, సహాయ మంత్రులు, మాజీ ప్రధానుల జీతాలు, ఇతర భత్యాలు, ప్రయాణ ఖర్చులు, వీవీఐపీల కోసం ప్రత్యేక విమాన ప్రయాణాలు వంటి ఖర్చుల కోసం ఈ నిధులు వినియోగిస్తారు.

కాగా, జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్‌కు 2024-25లో రూ.270.08 కోట్లు కేటాయించగా, ఈసారి రూ.182.75 కోట్లకు కుదించారు. ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయానికి, జాతీయ పరిశోధనా ఫౌండేషన్ పరిపాలనా ఖర్చులకు రూ.70.12 కోట్లు కేటాయించారు. 2024-25లో రూ.65.72 కోట్లు వినియోగించారు.

మరోవైపు క్యాబినెట్ సెక్రటేరియట్‌కు రూ.75.68 కోట్లు (2024-25లో రూ.73.98 కోట్లు), ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) పరిపాలనా ఖర్చులకు రూ.70.91 కోట్లు (2024-25లో రూ. 65.30 కోట్లు) కేటాయించారు. 2024-25లో మాదిరిగానే ఆతిథ్యం, వినోద ఖర్చుల కోసం ప్రస్తుత బడ్జెట్‌లో కూడా రూ.4 కోట్లుగా పేర్కొన్నారు. అలాగే మాజీ గవర్నర్లకు సెక్రటేరియట్ సహాయం చెల్లింపుల కోసం గతంలో మాదిరిగానే రూ.1.80 కోట్లు కేటాయించారు.

రహదారులపై మళ్లీ చెత్త డబ్బాలు.. 477 జీవీపీ పాయింట్లలో 931 బిన్లు!

–నూతన టెక్నాలజీతో ఆమల్లోకి తెచ్చిన జీహెచ్ఎంసీ

హైదరాబాద్, ఫిబ్రవరి 1 గ్రేటర్ హైదరాబాద్‌లో చెత్త సమస్య జఠిలంగా మారింది. గార్బేజ్ ఫ్రీ సిటీనే లక్ష్యమని జీహెచ్ఎంసీ చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం ఇందుకు విరుద్ధమైన పరిస్థితులు కనబడుతున్నాయి. ఎక్కడ చూసినా పేరుకుపోయిన చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయి. ప్రధాన రహదారుల నుంచి గల్లీ రోడ్ల దాకా చెత్త పేరుకుపోతున్నది. తరచూ చెత్త వేసే ప్రాంతాలు (గార్బేజి వనరేబుల్ పాయింట్లు/జీవీపీ)లో చెత్త లేకుండా చేసేందుకు అధికారులు మళ్లీ తెరపైకి బిన్ల (చెత్త డబ్బాలు)ను అందుబాటులోకి తెచ్చారు.

ఆరు జోన్ల పరిధిలో 477 జీవీపీ పాయింట్లను గుర్తించి 931 బిన్లు ఏర్పాటు చేస్తూ కమిషనర్ ఇలంబర్తి నిర్ణయం తీసుకున్నారు. ఒక్కొక్కటి 1100 లీటర్ల సామర్థ్యం గల బిన్లు జీవీపీ సెంటర్ల వద్ద ఏర్పాటు చేయనున్నారు. అడ్వాన్స్ ట్రాకింగ్ సిస్టమ్స్ ఆర్ఎఫ్ఐడీ విధానంలో పర్యవేక్షణ జరగనుంది. 70 శాతం బిన్లులో చెత్త పడగానే ఆర్ఎఫ్ఐడీ సెన్సార్ ద్వారా ఆ రూట్‌లో ఉన్న స్వచ్ఛ వాహనాన్ని (లిఫ్టింగ్ చేసే వాహనం) అలర్ట్ చేస్తుంది. దీంతో అటుగా వెళ్లే వాహనం ద్వారా ఈ బిన్లలోని చెత్తను క్లియర్ చేయనున్నారు. తద్వారా గతంలో మాదిరిగా జీవీపీ పాయింట్ల వద్ద కుక్కలు, పశువులు చిందర వందర చేసే అవకాశాలు ఉండవని అధికారులు తెలిపారు.

బడ్జెట్‌పై వారి తీరే యూజ్‌లెస్.. విపక్షాలపై కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే ఫైర్..!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 కేంద్ర బడ్జెట్‌పై విపక్ష నేతల ప్రకటనల తీరుపై కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే తీవ్రంగా మండిపడ్డారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు సమర్పించిన కేంద్ర (2025-26) బడ్జెట్‌పై విపక్షాల దృక్పథం యూస్‌లెస్ అని కొట్టి పారేశారు. దేశంలోని అన్ని సెక్షన్ల ప్రజల ఆకాంక్షలను 'కేంద్ర బడ్జెట్ యూజ్‌లెస్ అని విపక్షాలు అంటున్నాయి. కానీ, వారి దృక్పథమే మాత్రమే యూజ్‌లెస్. ఆర్థిక వ్యవస్థ పురోగతికి బడ్జెట్ దోహదం చేస్తుంది. అన్ని సెక్షన్ల ఆకాంక్షలను బడ్జెట్‌లో పరిగణనలోకి తీసుకున్నారు' అని రాందాస్ అథవాలే పేర్కొన్నారు. నీతారామన్ పార్లమెంట్‌కు సమర్పించిన కేంద్ర (2025-26) బడ్జెట్‌పై విపక్షాల దృక్పథం యూస్‌లెస్ అని కొట్టి పారేశారు. దేశంలోని అన్ని సెక్షన్ల ప్రజల ఆకాంక్షలను 'కేంద్ర బడ్జెట్ యూజ్‌లెస్ అని విపక్షాలు అంటున్నాయి. కానీ, వారి దృక్పథమే మాత్రమే యూజ్‌లెస్. ఆర్థిక వ్యవస్థ పురోగతికి బడ్జెట్ దోహదం చేస్తుంది. అన్ని సెక్షన్ల ఆకాంక్షలను బడ్జెట్‌లో పరిగణనలోకి తీసుకున్నారు' అని రాందాస్ అథవాలే పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు సమర్పించిన కేంద్ర (2025-26) బడ్జెట్‌పై విపక్షాల దృక్పథం యూస్‌లెస్ అని కొట్టి పారేశారు. దేశంలోని అన్ని సెక్షన్ల ప్రజల ఆకాంక్షలను 'కేంద్ర బడ్జెట్ యూజ్‌లెస్ అని విపక్షాలు అంటున్నాయి. కానీ, వారి దృక్పథమే మాత్రమే యూజ్‌లెస్. ఆర్థిక వ్యవస్థ పురోగతికి బడ్జెట్ దోహదం చేస్తుంది. అన్ని సెక్షన్ల ఆకాంక్షలను బడ్జెట్‌లో పరిగణనలోకి తీసుకున్నారు' అని రాందాస్ అథవాలే పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు సమర్పించిన కేంద్ర (2025-26) బడ్జెట్‌పై విపక్షాల దృక్పథం యూస్‌లెస్ అని కొట్టి పారేశారు. దేశంలోని అన్ని సెక్షన్ల ప్రజల ఆకాంక్షలను 'కేంద్ర బడ్జెట్ యూజ్‌లెస్ అని విపక్షాలు అంటున్నాయి. కానీ, వారి దృక్పథమే మాత్రమే యూజ్‌లెస్. ఆర్థిక వ్యవస్థ పురోగతికి బడ్జెట్ దోహదం చేస్తుంది. అన్ని సెక్షన్ల ఆకాంక్షలను బడ్జెట్‌లో పరిగణనలోకి తీసుకున్నారు' అని రాందాస్ అథవాలే పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు సమర్పించిన కేంద్ర (2025-26) బడ్జెట్‌పై విపక్షాల దృక్పథం యూస్‌లెస్ అని కొట్టి పారేశారు. దేశంలోని అన్ని సెక్షన్ల ప్రజల ఆకాంక్షలను 'కేంద్ర బడ్జెట్ యూజ్‌లెస్ అని విపక్షాలు అంటున్నాయి. కానీ, వారి దృక్పథమే మాత్రమే యూజ్‌లెస్. ఆర్థిక వ్యవస్థ పురోగతికి బడ్జెట్ దోహదం చేస్తుంది. అన్ని సెక్షన్ల ఆకాంక్షలను బడ్జెట్‌లో పరిగణనలోకి తీసుకున్నారు' అని రాందాస్ అథవాలే పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు సమర్పించిన కేంద్ర (2025-26) బడ్జెట్‌పై విపక్షాల దృక్పథం యూస్‌లెస్ అని కొట్టి పారేశారు. దేశంలోని అన్ని సెక్షన్ల ప్రజల ఆకాంక్షలను 'కేంద్ర బడ్జెట్ యూజ్‌లెస్ అని విపక్షాలు అంటున్నాయి. కానీ, వారి

పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతాం : హరీశ్ రావు

సిద్దిపేట, ఫిబ్రవరి 1 పుల్లూరు నారసింహ క్షేత్రాన్ని సుమారు మూడున్నర కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో జరుగుతున్న పుల్లూరు బండ జాతర చివరి రోజు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బండ పైకి వాహనాలు వెళ్లడం కోసం 35 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, 35 లక్షల టీటీడీ నిధులతో దేవాలయాన్ని పునరుద్ధరింప జేశామన్నారు. 10 లక్షల రూపాయలతో దేవాలయం చుట్టూ షెడ్ నిర్మించినట్లు వివరించారు.

బండపై మంచినీటి సమస్యను శాశ్వతంగా దూరం చేయడం కోసం 80 లక్షల రూపాయలతో మంచినీటి ట్యాంకును నిర్మాణం చేశాం. 50 లక్షల రూపాయలతో బండపై కల్యాణ మండపం, సుమారు 20 లక్షల రూపాయలతో సుడా పార్క్ ను ఏర్పాటు చేసి వచ్చే భక్తులకు ఆహ్లాదాన్ని ఇచ్చామన్నారు. ఇలా అనేక అభివృద్ధి పనులు చేసినట్లు ఆయన తెలిపారు.

భవిష్యత్‌లో మరిన్ని నిధులు కేటాయించి దేవాలయాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేస్తామని వివరించారు. పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రాష్ట్రంలో ఎన్నో దేవాలయాలు అభివృద్ధి చేసుకున్నాం. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క దేవాలయానికి కూడా నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు. కాళేశ్వరం జలాలతో స్వామి పాదాలు కడుగుతా అని చెప్పి ఆచరణలో చేసి చూపించామన్నారు.

డివైడర్‌ను ఢీకొట్టిన కారు.. డాక్టర్ స్పాట్‌డెడ్, వైద్యురాలి పరిస్థితి విషమం

హైదరాబాద్, ఫిబ్రవరి 1రంగారెడ్డి జిల్లా నార్సింగీలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం ఉదయం నార్సింగీ సమీపంలోని ఖానాపూర్ వద్ద వేగంగా దూసుకొచ్చిన కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందారు. మరో మహిళ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బాధితురాలిని దవాఖానకు తరలించారు.బాధితులను జస్వంత్, భూమికగా గుర్తించారు. ఇద్దరూ వైద్యులని, కామినేని దవాఖానలో హౌస్ సర్జన్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. జన్వాడలో ఓ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగిందన్నారు. భూమికది ఎల్బీ నగర్ అని, జస్వంత్ బాచుపల్లికి చెందినవారని వెల్లడించారు. ప్రస్తుతం భూమిక పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కథా నిలయం

28 వ వార్షికోత్సవ సభ

నిర్వహణ ఖమ్మం ఈస్టటిక్స్

ఖమ్మంలో

వేదిక ఫంక్షన్ హాల్ ఇల్లందు క్రాస్ రోడ్స్

ఫిబ్రవరి 2, ఉదయం 10.30 నుంచి, సాయంత్రం 5 గంటలవరకు, సాహితీసంరంభం

సెషన్ 1

అధ్యక్షత : దాసరి అమరేంద్ర

ముఖ్య అతిథి : ఘంటా చక్రపాణి

కార్యదర్శి వార్షిక నివేదిక : దాసరి రామచంద్రరావు

విశ్లేషణలు

పెద్దింటి అశోక్ కుమార్

ప్రభావితం చేసిన తెలుగు కథకులు

రవిమారుత్

ఖమ్మం సాహితీ వికాసం

సీతారాం

భిన్న కథకులు, విభిన్న కథనరీతులు

వినోదిని

నాలుగు తెలుగు ప్రాంతాల స్త్రీల కథలలో పోలికలు, తేడాలు

సభికుల అభిభాషణ

భోజనవిరామం 1 గంట నుంచి 1.45 వరకు

page 2

సెషన్ 2

పుస్తకావిష్కరణలు

నిమ్మగడ్డ శేషగిరి రావు
దాసరి అమరేంద్ర
ట్రావెలాగ్
మనమెరుగని లాటిన్ అమెరికా

పుస్తక పరిచయం : ముళ్ళపూడి సుబ్బారావు

వంశీ కృష్ణ
కథలు
గోధుమ రంగు ఊహ

పుస్తక పరిచయం : తోట సుభాషిణి

పానల్ డిస్కషన్

తెలంగాణ కథ, సమాజ కేంద్రకం - వ్యక్తి కేంద్రకం, పరిణామం

* సంగిశెట్టి శ్రీనివాస్ * కె. పి అశోక్ కుమార్ * దేవకి తిరునగరి

చర్చా నిర్వహణ : ప్రసేన్

సమాపన ప్రసంగాలు : కాళీపట్నపు సుబ్బారావు, వివిన మూర్తి

అందరికీ ఆహ్వానం

block your date

ఖమ్మం ఈస్టటిక్స్

తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

-రాష్ట్రానికి మరోసారి మొండి చేయి
-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 1(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం మరోమారు విస్మరించిందని శనివారం జరిగిన బడ్జెట్ కేటాయింపుల్లో మరోసారి తెలంగాణ రాష్ట్రానికి నిరాశే ఎదురైందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్(2025-26) పై ప్రభుత్వ విప్ స్పందిస్తూ అన్ని వర్గాలను నిరాశపర్చిన బడ్జెట్ ఇదని,పరుసగా ప్రజలకు పదోసారి నిరాశే మిగిలిందన్నారు. రాజీవ్ గాంధీ, పి.వి. నరసింహారావు,డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రులుగా ఉన్న సమయంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లు దేశాన్ని మరో స్థాయికి తీసుకెళ్లాయనీ తెలిపారు. గత పది సంవత్సరాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ పూర్తిగా విఫలమై దేశ పురోగతిని అడ్డుకున్నాయన్నారు..

ప్రజలను గందరగోళపర్చడమే ప్రధానమంత్రి మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లక్ష్యమని స్పష్టమైందనీ,పేదలు,యువత, రైతులు,మహిళలు.. ఈ నాలుగు వర్గాలను అభివృద్ధి ఇంజిన్‌లుగా పేర్కొన్న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చెప్పిన నాలుగు వర్గాలకు పూర్తిగా నిరాశే మిగిలిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బిజెపి పార్లమెంటు సభ్యులు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న సాధించింది సున్నా అని అన్నారు.. కేవలం ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదన్నారు. మొదటి నుంచి కేంద్ర ప్రభుత్వం ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నదనీ దుయ్యబట్టారు.ఢిల్లీ, బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర బడ్జెట్ తయారు చేసినట్లు ఉందని అన్నారు. ఐదు సార్లు బడ్జెట్‌లో బీహార్ అంశాలను ప్రస్తావించారనీ బడ్జెట్‌లో తెలంగాణ అంశం కానీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు గురించి మాట్లాడ లేదని తెలిపారు. విభజన హామీలు, ట్రైబల్ యూనివరిస్టీ గురించి చెప్పలేదన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని బడ్జెట్‌లో నిర్లక్ష్యం చేశారని,తెలంగాణతో తమకు బంధం లేదని ఈ రోజు బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది అని ధ్వజమెత్తారు

అన్ని వర్గాలకు మేలు చేసే బడ్జెట్ : బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్..

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 1(నేటినిజం ప్రతినిధి): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ శనివారం రోజున ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మీరు చేసే విధంగా ఉందని, వికసత్ భారత్ లక్ష్యానికి అనుకూలంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ అన్నారు. శనివారం శ్రీధర్ మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల అభివృద్ధి.. ఆర్థికాభివృద్ధిని పెంచేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, ఈ మేరకు 2025 బడ్జెట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ భారీగా నిధులను కేటాయించా వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ శ్రేయస్సు, వలసలను పరిష్కరించడానికి, అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ లో భారీగా నిధులను కేటాయించడం హర్షణీయమన్నారు. వ్యవసాయం, ఎం ఎస్ ఎం ఈ, ఎగుమతులు, పెట్టుబడులతోపాటు, ఆరు రంగాల్లో సమూల మార్పుల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం మంచి పరిణామన్నారు. వలసలు అరికట్టడంపై అలాగే ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాలకు రుణ సదుపాయాలను కల్పించడం సంతోషకరమన్నారు. ఘనంగా బడ్జెట్లో పేదలు, యువత, రైతులు, మహిళలకు పెద్దపీట వేశారన్నారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారుల కు కొత్త పన్ను విధానంలో రూ. 12 లక్షల వరకు పన్ను సున్నా, వృద్ధులకు వడ్డీపై టీసీఎస్ ఊరట, 36 ఔషధాలకు బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగింపు, కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంపు లాంటి అనేక అంశాలు ప్రజలందరికీ ఊరట నిచ్చే విషయమన్నారు.

రాష్ట్రాల పెట్టుబడుల అనుకూలత సూచీని ఈ ఏడాది ప్రారంభించనున్న ప్రభుత్వం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి ఈరోజు పార్లమెంటులో 2025-26 సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు.

రెగ్యులేటరీ సంస్కరణలు

సాంకేతిక ఆవిష్కరణలు, ప్రపంచ విధాన పరిణామాలకు అనుగుణంగా నిబంధనలు తప్పనిసరిగా అమలయ్యేలా చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తన బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి తెలిపారు. విధానాలు, విశ్వాసం ఆధారంగా లైట్-టచ్ రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్ ఉత్పాదకతను, ఉపాధిని అత్యంత ప్రభావితం చేయనుందన్నారు. ఈ విధానం ద్వారా, పాత చట్టాల ప్రకారం రూపొందించిన నిబంధనలను సవీకరించనున్నట్లు తెలిపారు.

ఇరవై ఒకటో శతాబ్దానికి తగిన ఈ ఆధునిక, అనువైన, ప్రజాహిత, విశ్వాస ఆధారిత నియంత్రణ విధానాన్ని రూపొందించడానికి, శ్రీమతి నిర్మలా సీతారామన్ నాలుగు నిర్దిష్ట చర్యలను ప్రతిపాదించారు:

రెగ్యులేటరీ సంస్కరణల కోసం ఉన్నత స్థాయి కమిటీ

ఆర్థికేతర రంగంలో అన్ని నిబంధనలు, సర్టిఫికేషన్స్, లైసెన్సులు, అనుమతుల సమీక్ష కోసం రెగ్యులేటరీ సంస్కరణలను అమలు చేసేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఏడాదిలోగా ఈ కమిటీ సిఫార్సులను ఆశిస్తున్నట్లు తెలిపారు. విశ్వాస ఆధారిత ఆర్థిక పాలనను బలోపేతం చేయడానికి, ముఖ్యంగా తనిఖీలు, అనుమతుల పరంగా 'వ్యాపార నిర్వహణ సౌలభ్యాన్ని' మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు, ఈ ప్రయత్నంలో భాగస్వాములయ్యేలా రాష్ట్రాలను ప్రోత్సహిస్తామన్నారు.

రాష్ట్రాల పెట్టుబడుల అనుకూలత సూచీ

పోటీతత్వ సహకార సమాఖ్య స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్తూ ఈ ఏడాది రాష్ట్రాల పెట్టుబడుల అనుకూలత సూచీని ప్రారంభించనున్నట్లు శ్రీమతి నిర్మలా సీతారామన్ తెలిపారు.

ఎఫ్ఎస్‌డీసీ యంత్రాంగం

ఆర్థిక స్థిరత్వం, అభివృద్ధి మండలి కింద, ప్రస్తుత ఆర్థిక నిబంధనలు, అనుబంధ సూచనల ప్రభావాన్ని అంచనా వేయడానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి తెలిపారు. ఇది వాటి జవాబుదారీతనాన్ని మెరుగుపరచడానికి అలాగే ఆర్థిక రంగం అభివృద్ధి కోసం ఒక విధానాన్ని కూడా రూపొందిస్తుందన్నారు.

జన్ విశ్వాస్ బిల్లు 2.0

వివిధ చట్టాల్లోని 100కు పైగా నిబంధనలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం ఇప్పుడు జన్ విశ్వాస్ బిల్లు 2.0ని తీసుకువస్తుందని శ్రీమతి నిర్మలా సీతారామన్ తెలియజేశారు. జన్ విశ్వాస్ చట్టం 2023లోని, 180కి పైగా చట్టపరమైన నిబంధనలు క్రమబద్ధీకరించినట్లు తెలిపారు.

గత పదేళ్లలో ఆర్థిక, ఆర్థికేతర రంగాలు సహా పలు రంగాల్లో 'వ్యాపార నిర్వహణ సౌలభ్యం' పట్ల తమ ప్రభుత్వం దృఢమైన నిబద్ధతను ప్రదర్శించిందని కేంద్ర ఆర్థికమంత్రి తెలిపారు.

శివ దీక్ష సేవాసమితి ట్రస్టుకు శాశ్వత విరాళం అందజేత

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 1(నేటినిజం ప్రతినిధి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడలో ప్రతి ఏటా శివ స్వాముల కోసం నిర్వహించే శివదీక్ష సేవా సమితి నిత్యాన్నదాన ట్రస్టుకు వేములవాడ పట్టణానికి చెందిన విశాల్ కుమార్ మరియు వారి కుటుంబ సభ్యుల తరపున శాశ్వత అన్నదానానికై 11,116 రూపాయల విరాళాన్ని శనివారం రోజున ట్రస్టు సభ్యులకు అందజేశారు. స్వామివారి దీక్ష స్వీకరించిన స్వాములకు శివదీక్ష సేవా సమితి దాతల సహకారంతో ఏర్పాటుచేసి అన్నదానానికి విరాళం అందజేయడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. 41 రోజులు ఎంతో నిష్ట నియమాలు కష్టనష్టాలకోర్చి ట్రస్టు సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని, స్వామివారి ఆశీస్సులు అందరిపై ఎల్లవేళలా ఉండి మరింత మంది దాతలు అలాగే స్వామివారి సహకారంతో ట్రస్టు నిరంతరం స్వాముల సేవలో ఉండా లని సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివ దీక్షా సేవా సమితి ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్ గురు స్వామి, అధ్యక్షులు చేపూరి రవీందర్ గురు స్వామి, ప్రధాన కార్యదర్శి సామ వీర రమణయ్య గురు స్వామి, ట్రస్ట్ కోశాధికారి రాపెల్లి శ్రీధర్ గురు స్వామి , ఉప్పుల శ్రీనివాస్ గురుస్వామి, కోడం గణేష్ గురు స్వామి సత్రం ఇన్చార్జ్ గుంటి కనకయ్య గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌కు ఘన సత్కారం

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 1(నేటినిజం ప్రతినిధి): వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా మేదరి కుల బాంధవుడు యువకుడు పట్టణానికి చెందిన కనికరపు రాకేష్ ను ప్రభుత్వం నియమించగా శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల మేదరి కుల సంఘం ఆధ్వర్యంలో కుల బాంధవులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా బోయిన్ పల్లి మండల మేదర సంఘం అధ్యక్షులు గుల్ల రాజయ్య మాట్లాడుతూ మేదరి కుల సంఘాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి మేదరి కుల యువకునికి వైస్ చైర్మన్ గా అవకాశం కల్పించడం చాలా సంతోషకరమని, మేదరి కులాన్ని ప్రభుత్వం అన్ని రంగాల్లో ఆదుకోవాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మండలం సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

-కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 1(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణానికి చెందిన బి నాయకులు మైలారం రాము సుమారు 10 మందితో పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయంతో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.. వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా రాష్ట్రంలోని ప్రజలకు న్యాయం జరగాలన్న కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైతుందని తెలిపారు.. గత కొన్ని సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో ఎంతో క్రియాశీకలంగా పనిచేస్తున్న సరైన గుర్తింపు దక్కలేదని అన్నారు..రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్ వస్తాది కృష్ణ, నాయకులు చిలుక రమేష్, గుర్రం తిరుపతి, దూలం భూమేష్, సిరిగిరి శ్రీకాంత్, బాబున్, పోతారం రాజ బోస్, చేరినవారు చింతల తాడే0 దేవయ్య, చింతల తాడే0 శ్రీను, మల్లేశం, మర్రిపల్లి మైసయ్య , పోతారం రమేష్, రాజు తదితరులు ఉన్నారు.

మలబార్ గోల్డ్ లో "బ్రైడల్ జువెలరీ షో"

- 10 రోజులపాటు ప్రత్యేక ప్రదర్శన
- భారీగా తగ్గింపు ధరలు

ఖమ్మం, ఫిబ్రవరి 1 (నేటినిజం ప్రతినిధి):ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, అతిపెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, తమ "బ్రైడల్ జ్యువెలరీ షో"ని మలబార్ గోల్డ్ డైమండ్స్, ఖమ్మం షోరూంలో ప్రారంభించారు. ఈ ''బ్రైడల్ జ్యువెలరీ షో 01ఫిబ్రవరి నుండి 10ఫి బ్రవరి, 2025వరకు కొనసాగుతుంది. భిన్న ప్రాంతాలు, విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించబడతాయి. కొత్త పెళ్లికూతురి అందచందాల నుండి పొందిన ప్రేరణతో విస్మయపరిచే ఆభరణాల సేకరణలను ఈ ప్రచారంలో భాగంగా ప్రదర్శిస్తోంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్. అంతే కాకుండా, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇతర బ్రాండ్లు అయిన భారతీయ వారసత్వ ఆభరణాలు మరియు హస్తకళారూపాల ఆభరణాల బ్రాండ్ 'డివైన్', వజ్రాభరణాల బ్రాండ్ 'మైన్', అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ 'ఎరా' మొదలైనవి కూడా ఈ ప్రచారంలో చోటుచేసుకున్నాయి. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్ అనే ప్రచారం ప్రారంభించింది ఇందులో భాగంగా భారత దేశ వ్యాప్తంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూములలో ఒకే ఉత్తమమైన ధర వినియోగదారులకి అందించడం జరుగుతుంది. అని నిర్వాహకులు తెలియజేసారు. షోరూం మేనేజర్ ఎర్రబోయిన రామారావు, స్టోర్ హెడ్ ఎం.విష్ణు మాట్లాడుతూ...ఈ ప్రత్యేక ఆఫర్లో దాదాపు 25% తగ్గింపు ధరలతో బ్రైడల్ జువెలరీ షోలో అమ్మకాలు సాగిస్తామన్నారు. బ్యూటీషన్ ప్రియాంక, బ్యాంకు ఉద్యోగిని సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్

-పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్
-రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకం
-తెలంగాణసహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా
-గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేనివిధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది
-తెలంగాణలో 50 లక్షల మందికిపైగా రైతులకు రూ.5 లక్షదాకా రుణం పొందే అవకాశం
-కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవాలి
-2027 నాటికి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్ ను రూపకల్పన
-పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్
-ఇది సంక్షేమ బడ్జెట్-ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ
-ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు
-బడ్జెట్ పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలి
-కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలి ఫిబ్రవార్
-కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

న్యూ డిల్లీ ఫిబ్రవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్); కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది. పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారుల, యువ పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన బడ్జెట్ ఇది. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరం. ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక చర్య. గత 75 ఏళ్లలో మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదు. అట్లాగే ఇది సంస్కరణల బడ్జెట్. 2027నాటికి అమెరికా, చైనా తరువాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే ఆ దిశగానే ఈ బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీగారి ఆధ్వర్యంలో ఇంత గొప్ప బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది. తెలంగాణసహా దేశంలో లక్ష రూపాయల లోపు జీతభత్యాలు పొందే ఉద్యోగులంతా ఇకపై పన్ను కట్టాల్సిన అవసరం లేకపోవడం గొప్ప విషయం.

తద్వారా ఒక్కో ఉద్యోగికి సగటున రూ.80 వేలు ఆదా అయ్యే అవకాశముంది. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయి. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముంది. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడం వల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముంది. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతోపాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ రైతులకు వరం. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయం. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్(రుణం) లభించే అవకాశముంది. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని కోరుతున్నా.వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా 'ధన ధాన్య క్రుషి యోజన పథకం'ను ప్రవేశపెట్టడం హర్షణీయం. పప్పు దినసుల కోసం ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతోపాటు జాతీయ పత్తి కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతోపాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముంది. ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్ లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామం. ఎంస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుండి రూ.10 కోట్లకు పెంచడంతోపాటు స్టార్టప్ లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోంది. విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్ ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం.

గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్ లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ గారు పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉంది. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న క్రుషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరుతున్నా...మొత్తంగా నిర్మలా సీతారామన్ గారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ (2025-26) దేశ గతిని మర్చబోతుంది. దేశమంటే మట్టి కాదోయ్... దేశమంటే మనుషులోయ్ అన్నట్లుగా... ఈ దేశంలోని 90 శాతం పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలను, అభివృద్ధిని కాంక్షిస్తూ రూపొందించిన బడ్జెట్ చరిత్రలో నిలిపోతుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93.
E-mail :netinijam93@gmail.com.

ఫిబ్రవరి నేటినిజం 2025

ఆది వారం		2	9	16	23
సోమ వారం		3	10	17	24
మంగళ వారం		4	11	18	25
బుధ వారం		5	12	19	26
గురు వారం		6	13	20	27
శుక్ర వారం		7	14	21	28
శని వారం	1	8	15	22	

కామారెడ్డి మున్సిపల్ అధికారుల తీరు బాధాకరం

కామారెడ్డి,ఫిబ్రవరి 1 (నేటినిజం ప్రతినిధి): కామారెడ్డి మున్సిపల్ అధికారుల పనితీరు దురదృష్టకరమని సామల శిలాసాగర్ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ప్రముఖ సామాజిక సేవాకారుడు, ఎన్నారై బల్ల ఆంజనేయులు జన్మదిన ఫ్లెక్సీలు మున్సిపల్ అధికారులు తొలగించడం దారుణమని ఎన్నారై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో ఎన్నారై అభిమానులు మీడియాతో మాట్లాడారు. శనివారం బల్ల ఆంజనేయులు జన్మదినం సందర్భంగా కామారెడ్డి పట్టణంలో రాజకీయ నాయకులకు సంబంధం లేకుండా ఏర్పాటు చేశామన్నారు. అయితే పట్టణంలో అనేక ఫ్లెక్సీలు ఉండగా కేవలం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించే వ్యక్తికి సంబంధించిన ఫ్లెక్సీలు మాత్రమే తొలగించడం సరికాదన్నారు. ఈ విషయమై కమిషనర్ ను అడగడానికి వెళ్లగా ఆమె సెలవులో ఉండటంతో టిపిఎన్ ను అడిగితే నిర్లక్ష్యంగా సమదానమిచ్చారన్నారు.

పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు

- కూటమి సర్కార్ పై మండిపడ్డ మాజీ మంత్రి ఆర్ కె రోజా

అమరావతి ఫిబ్రవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని కూటమి సర్కార్ పై మాజీ మంత్రి ఆర్ కె రోజా మండిపడ్డారు. ఇంతవరకు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడారు. కూటమి పాలనలో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, 8 నెలలైనా ఒక్కపైసా చెల్లించలేదని అడిగారు. ఫీజులు చెల్లించలేక విద్యార్థుల కష్టాలు వర్ణణాతీతం అని బాధను వ్యక్తం చేశారు. సంపద సృష్టించాక సూపర్ సిక్స్ అమలు చేస్తామని.. చావుకబురు చల్లగా చెబుతున్నారని నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ పైన విమర్శలు గుప్పించారు. బటన్ నొక్కడం పెద్ద విషయమా?, ఇప్పుడు ఎందుకు బటన్ నొక్కడం లేదని ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్ మెంట్ సహా అన్ని పథకాలూ ఆపేశారని, ఆరోగ్యశ్రీ కూడా నిలిపేశారని, వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేశారని దుయ్యబట్టారు. 'పథకాలు అమలు చేయకపోతే నా కాలర్ పట్టుకోవాలని గతంలో లోకేష్ అన్నారు, ఇప్పుడు ఎవరి కాలర్ పట్టుకోవాలి?' అని రోజా ప్రశ్నించారు.